ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




గురువారం 28 మే 2026
సంపుటి: 28 సంచిక: 59
Thursday 28 May 2026
Vol.No 28 Issue No .59
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in



# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే27 : రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు మిగతా 2లో..

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ,మే27 : తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి మిగతా 2లో..

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్



హైదరాబాద్,మే27 : వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మిగతా 2లో..

## పెరుగుతున్న ఎండల తీవ్రత

### అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన



న్యూఢిల్లీ,మే27 : దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు మిగతా 2లో..

## రణరంగంగా మారిన గాంధీభవన్

### మంత్రుల సమక్షంలోనే నేతల బాహాబాహీ



హైదరాబాద్,మే27 : హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ మిగతా 2లో..

## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

- సిద్ధరామయ్యను తప్పకోవాలని అధిష్టానం సూచన
- నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం
- 30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం
- సిద్దరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం



న్యూఢిల్లీ,మే27 : కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం మిగతా 2లో..

## అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్



హైదరాబాద్,మే27 : భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., మిగతా 2లో..

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

- సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు




హైదరాబాద్,మే27 పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు మిగతా 2లో..

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

- పంటల కొనుగోలు లేక దీనావస్థ
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
- పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు



హైదరాబాద్,మే27 : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మిగతా 2లో..

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

### వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు



కాళేశ్వరం,మే27 : కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ మిగతా 2లో..

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే
- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే
- వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు




అమరావతి,మే27 : విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినీచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా మిగతా 2లో..

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

- సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేసిన చరిత్ర వారిది
- డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారు
- పదో తరగతి పేపర్ లీక్ చరిత్ర వారిదని మరచిపోవద్దు
- మహానాడులో వైసిపి తీరును ఎండగట్టిన లోకేశ్



అమరావతి,మే27 : గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మిగతా 2లో..

విజన్ ఆంధ్ర



## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టు కోవాలని సూచించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతగరతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతగానో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు చాలా పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లను తాళ్లతో కట్టలేదని తేల్చిచెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు వైసీపీ ఎలా వచ్చిందో చూశామని.. ప్రజల దగ్గరకు టీడీపీ నేతలు వెళ్లాలని.. వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలాగా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం చాలా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళ్తున్నప్పుడు తొలిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, రైల్వేజోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమక్కు ÷టైర్ జెట్ పరిశ్రమ తీసుకువచ్చామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓ÷ూఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్నసరస్వతీ పుష్కరాలు

ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.

# రణరంగంగా మారిన గాంధీభవన్

యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ ఆల్ హాజీల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**- త్యాగం,విశ్వాసం,మానవతా విలువలకు ప్రతీక బక్రీద్: మంత్రి**

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 27,(విజన్ ఆంధ్ర) బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం,విశ్వాసం,మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత,సహనం,పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఈ




పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి,సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని,ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్తారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.కర్నాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం సిద్ధరామయ్య సేవలను కేంద్ర స్థాయిలో ఉపయోగించు కునేందుకు వీలుగా ఆయనను రాజ్యసభకు పంపాలని పట్టుదలగా ఉంది. అయితే ఆలోచించుకునేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని సిద్ధరామయ్య కోరినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడంతో సిద్ధరామయ్య ఎప్పుడు రాజీనామా చేస్తారు? డీకే ఎప్పటిలోగా ప్రమాణస్వీకారం చేస్తారనే అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఇందులో రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ఆప్షన్ ప్రకారం ఈనెల 28న కానీ 29న కానీ సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేసే అవకాశం ఉంది. అదే జరిగితే ఈవారం చివర్లో 30వ తేదీ డీకే కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. రెండో ఆప్షన్ ప్రకారం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునే విషయంలో జాప్యం తలెత్తవచ్చు. అదే జరిగితే జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాతే సిద్ధరామయ్య రాజీనామా చేయడం, డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టడం జరుగుతుంది. ఇకపోతే కర్ణాటక నుంచి 4 రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, సంఖ్యాబలం ఆధారంగా 3 సీట్లను కాంగ్రెస్ సునాయాసంగా గెలుచుకుంటుంది. సిద్ధరామయ్యకు ఒక రాజ్యసభ సీటును కాంగ్రెస్ అదిష్ఠానం ఇప్పటికే ఆఫర్ ఇచ్చింది. రెండో సీటులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోటీ చేసే అవకాశం ఉంది. ఖర్గే ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. కాగా, మూడో రాజ్యసభ సీటు డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు కేటాయించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కాగా, కొత్త మంత్రివర్గంలో కనీసం ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉండాలని, తద్వారా 'పవర్ బ్యాలెన్స్'కు వీలుంటుందని సిద్ధరామయ్య వర్గం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. డీకే శివకుమార్ చేతిలో ప్రస్తుతం ఉన్న కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఆ వర్గం కోరుతున్నట్టు చెబుతున్నారు.

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యానం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్‌ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు.

ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ?

ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.

ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది.

ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

# బక్రీద్ సందర్భంగా జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- ఎస్పీ మహేష్ బి. గితే**

**- విద్వేష పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులతో 24 గంటల తనిఖీలు**




బక్రీద్ పండుగకు పోలీస్ శాఖ పూర్తి భద్రతా చర్యలు

వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో ఉన్న ఈద్గాను బుధవారం ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పండుగను ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో, శాంతి సామరస్యాల మధ్య జరుపుకోవాలని ఎస్పీ కోరారు. జిల్లాలోని అన్ని ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యాపించే వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల్లో విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ఉండి సమర్ధవంతమైన సేవలు అందించాలి

**- ఎస్పీ మహేష్ బి. గితే**

**- వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**







వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపర్చే దిశగా ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను ఎస్పీ సమీక్షించారు. స్టేషన్ పరిసరాల పరిశు భ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై కూడా ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజల ఫిర్యాదులపై ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే స్పందించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలు, ప్రాంతాలపై పూర్తి సమాచారం కలిగి ఉండాలని, ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ తనిఖీలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, ఎల్లగౌడ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**- ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా అమలు చేయాలి..**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 27..జిల్లాలో గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్, పోలీస్, పశుసంవర్ధక శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పండుగ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా స్లాటర్ హౌస్‌ల వద్ద అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.స్లాటర్ హౌస్‌ల నుంచి వెలువడే వ్యర్థాలను నిబంధనల ప్రకారం సక్రమంగా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆవులు, దూడల వధ పూర్తిగా నిషేధమని, దీనిపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్లాటర్ హౌస్‌ల వద్ద మున్సిపల్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వేడుకలు నిర్వహించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ఆవులు, దూడల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, జిల్లా పశు వైద్యాధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 26,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తరలింపు వేగవంతం

***అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు***



మహబూబ్‌నగర్ మే 26,(విజన్ ఆంధ్ర ) : యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 564 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

**ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలు**

తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. మిగిలిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యం వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వెంటనే తరలించడం సాధ్యంకాలేదని, నీటిని తొలగించిన అనంతరం ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**భూత్పూర్ మండలంలో ప్రత్యేక పర్యవేక్షణ**

భూత్పూర్ మండలం షేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలనలు చేపట్టారు. హస్నాపూర్ పీపీసీని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, రైతు వరిని పీపీసీ వద్ద కాకుండా సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టినట్లు గుర్తించారు. భారీ వర్షాలతో అక్కడ సుమారు 150-200 వరి సంచులు నీటిలో తడిసిపోయినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు చర్చించి, ముందుగా వరిని అక్కడి నుంచి తరలించి, సక్రమంగా సంచుల్లో నింపి మిల్లుకు తీసుకురావాలని నిర్ణయించారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

**జిల్లాలో ధాన్యం కొనుగోలు చెల్లింపులు**

జిల్లాలో ఇప్పటివరకు 15,046 మంది రైతుల నుంచి 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో 81,681 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే వివిధ రైస్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే 11,267 మంది రైతులకు కనీస మద్దతు ధర (మీరా) కింద సుమారు రూ.145 కోట్ల చెల్లింపులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- బాలానగర్, చెక్కపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన : కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- తూకం పూర్తైన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**



వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో మే 27 (విజన్ ఆంధ్ర): వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం వేములవాడ పట్టణంలోని బాలానగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం పరిమాణం, మిల్లులకు తరలించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తూకం పూర్తైన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొనుగోళు త్వరగా పూర్తి చేసి, వాహనాలను ఇతర కొనుగోలు కేంద్రాలకు తరలించేలా సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల మార్పిడి, ఆయిల్ పామ్ సాగు, సన్న వడ్ల సాగుపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ భరోసా**



వనపర్తి, జిల్లా ప్రతినిధి మే 27 (విజన్ ఆంధ్ర) : అకాల వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యపు కొనుగోలు కేంద్రంతో పాటు వనపర్తిలోని చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డును అకస్మాత్తుగా సందర్శించి, వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ రెండు చోట్లా ఉన్న పరిస్థితిని గమనించిన అదనపు కలెక్టర్ తక్షణమే స్పందించారు. ధాన్యం మరింత పాడవకుండా ఉండేందుకు, రైస్ మిల్లులకు తరలించేలా వెంటనే అవసరమైన వాహనాలను క్షేత్రస్థాయికి రప్పించి, ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు పండించిన తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. రవాణా కాంట్రాక్టర్లు ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలి." ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిబంధనల ప్రకారం ట్రక్ షీట్లను త్వరితగతిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్యపడొద్దని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో మార్కెట్ కమిటీ అధికారులు, ఐకేపీ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- సవాయిగూడెంలో 4 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పరిశీలన**

**- వనపర్తిలో సీఎంటీసీ, జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ముందుగా వనపర్తి మండలం సవాయి గూడెం గ్రామంలో వనపర్తి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న 4 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టు మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, డి ఆర్ డి ఓ ఉమాదేవి పాల్గొన్నారు. అనంతరం వనపర్తి మండలంలో కమ్యూనిటీ మేనేజ్ ట్రైనింగ్ సెంటర్ మరియు జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన ఆధునిక వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ద్వారా సంబంధిత సిబ్బందితో సమావేశమై కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. సీఎంటీసీ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలు, జీవనోపాధి అవకాశాలు మరియు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు



చేయాలని సూచించారు. జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల హింసలు, చట్టపరమైన హక్కులు, మహిళా రక్షణ చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల భద్రత, గౌరవం మరియు సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తదుపరి నిర్వహించిన బహిరంగ సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత మరియు సామాజిక అభివృద్ధి కోసం పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ఎల్ఎన్ మాధవి, డీఆర్‌డీఓ పి. ఉమాదేవి, అదనపు డీఆర్‌డీఓ వై. సరోజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సంస్థల ప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో తెగిపడిన విద్యుత్ వైరు తప్పిన ప్రమాదం

**కాలనీ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఫిర్యాదుతో అప్రమత్తమైన అధికారులు**



అల్వాల్, మే 27,(విజన్ ఆంధ్ర): అల్వాల్ సర్కిల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో బుధవారం ఉదయం ఐదు గంటలకు మెయిన్ రోడ్ లో మెయిన్ ఎలక్ట్రిక్ ఫేస్ వైర్ కట్ అయిపోయి రోడ్డు మీద పడింది. ఆ సమయంలో వాకింగ్ చేస్తున్న కాలనీ అధ్యక్షులు బి.నాగేశ్వరరావు ఇది గమనించి అక్కడే నిలబడి ఎవరూ రాకుండా చూస్తూ, లోతుకుంట ఎలక్ట్రిక్ ఆఫీస్ కు లైన్మెన్ రామారావుకి ఫోన్ చేశారు. అలాగే కాలనీలో ఉన్న నారాయణకి కూడా ఫోన్ చేయగా 30 నిమిషాల తర్వాత వారందరూ వచ్చారు. అప్పటివరకు ఎవరూ రాకుండా వైర్ ను తొక్కకుండా పనివారు గానీ ఇంకెవరైనా గానీ వస్తే ప్రమాదంలో పడొచ్చని అక్కడే ఉన్నారు. లైన్మెన్ రామారావు గారు వెంటనే స్పందించి ఏఈ రమేష్ కి రిస్కు టీం వారికి తెలియజేశారు. వెంటనే రిస్క్ టీం వాళ్లు వచ్చి, ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంటు నిలిపి వేసి తెగిపోయిన వైర్ ను కరెంటు పోల్ పైకి ఎక్కి సరైన విధంగా పూర్తి చేశారు. తమ ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి ఎలక్ట్రిసిటీ అధికారులు వచ్చి సమస్య పరిష్కరించినందుకు కాలనీ కమిటీ తరపున లైన్మెన్ రామారావుకి, ఏఈ రమేష్ కి, సిబ్బందికి ఆ కాలనీ అధ్యక్షులు బి.నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రెడ్‌క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టి రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దాన కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో సభ్యత్వ నమోదును విస్తృతంగా పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టి రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో యువత, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. సమాజ సేవలో రెడ్ క్రాస్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం రవాణా వేగవంతం చేయాలి

**రైతులకు రవాణా ఖర్చులు తిరిగి చెల్లించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27 (విజన్ ఆంధ్ర) : మిల్లుల వద్ద వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలని, కావాలంటే హమాలి కార్మికులను అదనంగా రప్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని సప్తగిరి మరియు శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి ఆయా ప్రదేశాల్లో వరి ధాన్యం నిల్వల కోసం జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఆయా రైస్ మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ వరి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం మరింతమంది కూలీలను ఏర్పాటు చేసుకొని, లారీలను ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనే అన్‌లోడ్ చేయాలని సూచించారు. గోదాముల్లో వరిని భద్రంగా నిల్వ చేయాలని తెలిపారు. శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ వద్ద మిల్లర్‌తో మాట్లాడిన కలెక్టర్ అదనపు నిల్వ స్థలాన్ని తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. తద్వారా మరింత వరి మిల్లుకు చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిని తరలించేందుకు తమ ప్రైవేట్ లారీలను కూడా వినియోగించాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం నిల్వల కోసం అదనపు స్థలాలను గుర్తించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

కలెక్టర్ పెద్దమందడి మండల కేంద్రంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు ఎన్ని వరి సంచులు తరలించారో, ఇంకా ఎన్ని సంచులు కొనుగోలు చేయాల్సి ఉందో ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌ను కలిసి లారీల కొరత తీవ్రంగా ఉందని, వరిని మిల్లులకు తరలించేందుకు అదనపు లారీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రవాణా ఖర్చులను తామే భరిస్తున్నామని రైతులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ లారీ రవాణా కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మరిన్ని లారీలను కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే రైతులు చెల్లించిన రవాణా ఖర్చులను కాంట్రాక్టర్ నుంచి వసూలు చేసి రైతులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ పాండు నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆపదలో ఆదుకోవడమే పెద్ద సాహాయం

**- మేయర్ ధర్ని మధుకర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అకాల వర్షం,ఈదురు గాలుల బీభత్సం వలన నష్టపోయిన కుటుంబానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్ తక్షణ సాయం కింద రూ, 5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మధుకర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27 వ డివిజన్ లో మంగళవారం కురిసిన అకాల వర్షంకీ ,గాలుల కారణంగా వేల్పుల నరసయ్య ఇంటి పై చెట్టు విరిగిపడి రేకులు పగిలిపోవడం దురదృష్టకరమన్నారు. ఆపదలోఉన్న వారిని ఆదుకోవడమే పెద్ద సహాయం అని తెలిపారు. 27 వ డివిజన్ కార్పొరేటర్ ద్వార విషయం తెలుసుకుని నరసయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా గాలి వానలో అక్కడక్కడ విరిగిపోయిన చెట్లను వెంటనే సరి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు 27 డివిజన్ కార్పొరేటర్ కొండ్ర రాజేశ్వరి లింగయ్య, కార్పొరేటర్ అమృత రాజ్ కుమార్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు జరుపుకోవాలి

**- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**- ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు**

**- సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేసే పవిత్ర పర్వదినం**

**- ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక ఏర్పాట్లు**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27 (విజన్ ఆంధ్ర) : త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, దయ, సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ, పరస్పర సహకారంతో పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# అర్హులైన వారందరికీ వర్గీకరణ లేకుండా ఏకకాలంలో పెన్షన్లు అందించాలి

**- జూన్ రెండు కోసం ఎదురుచూస్తున్న**

**- ఆసరా లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లద్దు**

**- 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి**



కొత్తగూడెం బ్యూరో మే 28(విజన్ ఆంధ్ర) : జూన్ 2 న నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్ల వద్దని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిగడప పద్మ మాట్లాడుతూ మీడియాలలో వస్తున్న సమాచారాన్ని బట్టి చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో ఆసరా పెన్షన్ దరఖాస్తులు ఉన్నాయని, కేవలం రెండు లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చూస్తున్నారని ఆమె అన్నారు. అలాగే అర్హులైన వారందరిలో ఏ బి సి వర్గీకరణ ద్వారా కొంతమందికే పెన్షన్లు వస్తాయనే వార్తలను కూడా చూస్తున్నామని దీన్ని బట్టి చూస్తే అర్హులైన వారందరికీ పెన్షన్లు వచ్చేటట్టు నమ్మకం కలగడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ సైట్ ఇవ్వకుండా జూన్ 2న సామాజిక పింఛన్లు ఇవ్వడం సాధ్యమేనా ఆమె ప్రశ్నించారు. పెన్షన్ల పంపిణీ కేవలం 5 రోజులు మాత్రమే ఉన్నాయని నేటికీ ఎలాంటి జీవో ఇచ్చినట్టు సమాచారం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఆన్లైన్ కేంద్రాల్లో గాని ,ప్రభుత్వ మున్సిపల్, గ్రామ ఆఫీసులలో గానీ దరఖాస్తులు ఆన్లైన్ చేయమని ప్రజలు కోరుతున్న ఆన్ లైన్ సైట్ లేదని వారు సమాధానం చెప్పడాన్ని చూస్తే ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయని ఆమె అన్నారు. ఒకవైపు ఇంటింటి సర్వే లో అనర్హుల తొలగింపు పేరుతో కోత విధించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఈ సర్వేలో అర్హులకు అన్యాయం చేస్తే ప్రజలు సహించరని ఆమె తెలిపారు. ఆసరా పెన్షన్ దారుల లైవ్ ధ్రువీకరణ మే 15 నుండి జూన్ 15 వరకు గడువు ఇవ్వడాన్ని బట్టి చూస్తే ప్రజల్లో అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి ఆమె పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆన్లైన్ సైట్ ను ఇచ్చి జూన్ రెండు లోపు అధికారులు ఎంక్వయిరీ చేసిన దరఖాస్తులన్నీ ఆన్ లైన్లో అప్ లోడ్ చేసి అర్హులైన వారందరికీ నూతన ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయలు, వికలాంగులకు 2000 రూ ..పెంచుతామన్న మాటకు కట్టుబడి లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కరుణశ్రీ, లక్ష్మి, మరమ్మ, దేవి ఇతరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**



కొత్తగూడెం బ్యూరో మే 28(విజన్ ఆంధ్ర) :త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదర, సోదరీమణులు వారి యొక్క కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆహ్లాదకరంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అదేవిధంగా ఈద్గా, మసీదులకు వెళ్ళు మార్గాలలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయాలు కలుగకుండా చర్యలు తీసుకున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేశారని తెలియజేయడం జరిగింది. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ శాఖకు తెలియజేయవలసిందిగా లేదా డయల్ 100ను సంప్రదించవలసిందిగా ప్రజలకు పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది.

# పని ప్రదేశాల్లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ






కొత్తగూడెం బ్యూరో మే 28(విజన్ ఆంధ్ర) : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ మరియు నవభారత్ ఉమెన్ ట్రైనింగ్ సెంటర్‌లో షీ టీం, ఎ హెచ్ టి యు ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో జరిగే వేధింపులు మరియు వాటి నివారణకు సంబంధించిన పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై పని ప్రదేశాల్లో జరిగే హింస, వేధింపులను అరికట్టేందుకు అమలులో ఉన్న పోష్ చట్టం, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ , లోకల్ కమిటీ విధులు మరియు ఫిర్యాదు విధానం గురించి వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 8712682131 మరియు సఖి హెల్ప్‌లైన్ నంబర్ 181 ను పాల్గొన్న వారికి తెలియజేశారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్లు ఒ లెనినా స్వర్ణలత, సి డబ్ల్యు సి సభ్యులు సుమిత్ర దేవి, అంబేద్కర్, సాదిక్ పాషా, 181 సఖి కో ఆర్డినేటర్ రాజమని, భరోసా ఏజీ ఆర్డినేటర్ సుమలత, ఉమెన్ హబ్ సంతోష రూప, labour ఆఫీసర్స్ హాజరు అయినారు.

# టౌన్‌షిప్ ప్రాంతాన్ని సందర్శించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



మల్కాజిగిరి, జవహర్ నగర్,మే 27, (విజన్ ఆంధ్ర): కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ, కుందన్‌పల్లి, కేఎస్ఆర్ టౌన్‌షిప్ ప్రాంతాలను బుధవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సందర్శించారు. నూతనంగా ప్రతిపాదించిన సీసీ రోడ్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి, ప్రతిపాదిత పనుల సమర్థవంతమైన అమలు, సకాలంలో పూర్తి కోసం సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ/ఎస్సీ లక్ష్మణ్, డీవై ఈఈ మాధవాచారి, ఏఈ మధురిమ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం.. రైతుల ఆందోళన

**- కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యపు బస్తాలు**

**- ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాల నిర్లక్ష్యంపై అన్నదాతల ఆగ్రహం**



విర్నపల్లి/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): అకాల వర్షంతో తడిసిన ధాన్యం.. రైతుల ఆందోళన రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వీర్నపల్లి మండలం అడవిపదిరతో పాటు ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట ప్రాంతాల్లో ధాన్యపు బస్తాలు వర్షానికి తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత, ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా రెండు నెలలుగా వరి కల్లాల్లోనే నిల్వ ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. అకాల వర్షంతో తూకం వేసిన బస్తాలు కూడా తడవడంతో భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో ఈదురు గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోవడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని రైతులు పేర్కొన్నారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని మండిపడుతున్నారు. ప్రకృతి వైపరీత్యంతో పాటు అధికారుల నిర్లక్ష్యం కూడా తమను నష్టపరిచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, వెంటనే కొనుగోళ్లు పూర్తి చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని రైతులు కోరుతున్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి సాధ్యం

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మహిళా వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మహిళలు కేవలం గృహిణులుగానే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ద్వారా అర్హులైన ప్రతి మహిళకు, స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వ రాయితీలు, రుణాలు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను మరింత సులభతరం చేస్తామని, వారు ఆర్థిక స్వాలంబన సాధించేందుకు అన్ని విధాలా చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్యపరచడంలో, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మండల సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సర్వసభ్య సమావేశాలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రగతికి బాటలు వేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు. సమాజంలో ఇంకా అక్కడక్కడా కొనసాగుతున్న బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళా సంఘాలు చొరవ చూపాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు అన్ని రకాల మౌలిక వసతులు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాల ప్రతినిధులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, అధికారులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, వివిధ గ్రామాల విఓఏలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయంలోనూ మహిళలకు రక్షణ కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) మహిళా ఉద్యోగులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలలో భాగంగా బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో మహిళా సంక్షేమ శాఖ, ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'పోష్ యాక్ట్ పై ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం చట్టప్రకారం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలో తప్పనిసరిగా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ' ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒకవేళ ఏ చిన్న కార్యాలయంలోనైనా ఈ కమిటీ అందుబాటులో లేకపోతే, జిల్లా స్థాయిలోని లోకల్ కంప్లైంట్ కమిటీ ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా విచారణలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మెజారిటీ ప్రభుత్వ విభాగాలు కేంద్ర ప్రభుత్వ 'షీ–బాక్స్' పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకున్నాయని, ఇంకా పెండింగ్‌లో ఉన్న శాఖలు ఏవైనా ఉంటే తక్షణమే ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కమిటీల పనితీరును రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్లు నిరంతరం పర్యవేక్షిస్తుంటాయని వివరించారు. మహిళా ఉద్యోగులకు తమ హక్కులపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దురదృష్టవశాత్తూ ఏవైనా వేధింపులు ఎదురైతే ఎక్కడ, ఎలా ఫిర్యాదు చేయాలో తెలియజేసేలా ప్రతి ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో, ఏంఆర్వి కార్యాలయం, అన్ని జిల్లా స్థాయి విభాగాల్లోని స్పష్టంగా కనిపించే ప్రదేశాలలో ఫ్లెక్సీలు లేదా కలర్ పోస్టర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. దీనిపై తీసుకున్న చర్యల తాలూకు నివేదికను త్వరలోనే జిల్లా సంక్షేమ అధికారికి సమర్పించాలన్నారు. బాధితులు అధైర్యపడకుండా టోల్ ఫ్రీ నెంబర్ 181, షీ–బాక్స్ పోర్టల్ లేదా నేరుగా రాతపూర్వక ఫిర్యాదుల ద్వారా తమ సమస్యలను కమిటీల దృష్టికి తీసుకురావచ్చని ఈ సదస్సు ద్వారా వివరించారు. అనంతరం మహిళా ఉద్యోగుల హక్కులు, రక్షణ మార్గదర్శకాలతో పోష్ యాక్ట్ ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, డిహెచ్ఎంహెచ్వో నరేందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఎస్సీడివో సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఎల్సి కమిటి చైర్ పర్సన్ భవన సింగ్, జడ్పీ సీఈఓ రవి, కోఆర్డినేటర్ యశోద, వివిధ శాఖల అధికారులు, ఇంటర్నల్ కమిటి మెంబెర్స్, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**- కలెక్టర్ రాజర్షిషా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) యువత పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న ప్రస్తుత తరుణంలో.. మన ప్రాచీన సాంప్రదాయ సంగీత, నృత్య కళలను కలదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళానిలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముక్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగీతం, నృత్యం వంటి లలిత కళలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదని, అవి మానసిక ప్రశాంతతను ఇవ్వడంతో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మక రంగాల్లో రాణించడం ఎంతో ఉత్తమమని పేర్కొన్నారు. జిల్లాలోని ఎంతోమంది నూతన ప్రతిభావంతులను గుర్తించి, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యాలలో నాణ్యమైన శిక్షణ ఇస్తూ అద్భుతమైన వేదికలను కల్పిస్తున్న శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళానిలయం నిర్వాహకుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ సంస్కృతికి, కళలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని స్థానిక కళాకారులను ప్రోత్సహించడానికి, ప్రాచీన కళలను ఆదరించడానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను గుర్తించి, వారిని సాంస్కృతిక రంగాల వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు ఆయన మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, కళానిలయం నిర్వాహకులు, స్థానిక కళాకారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలించాలని జాతీయ రహదారిపై రాస్తారోకో

**- రైతులను పట్టించుకోని అధికారులు**

**- కిలో మీటర్ల మేర నిలిచిన వాహనదారులు**

ముధోల్:27మే:విజన్ ఆంధ్ర : రైతులు విక్రయించిన వడ్లు ధాన్యం గోదాములకు తరలించాలని బుధవారం బైంసా బాసర జాతీయ రహదారిపై మండలంలోని తరోడ వద్ద చించాల,పిప్రి, వెంకటాపూర్, ముద్గల్, సరస్వతి నగర్, తరోడ గ్రామాల రైతులు రాస్తారోకను నిర్వహించారు.కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మి నెల రోజులు గడుస్తున్న లారీలు రాకపోవడంతో కల్లాల వద్దనే ఉండడంపై అధికారులపై మండిపడ్డారు. వర్షానికి కల్లాల



వద్ద ఉన్న ధాన్యం కుప్పలు ఇప్పటికే తడిసిపోవడంతో తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు లారీల వెంటనే పంపించాలని రైతులు రహదారిపై భీష్మించి కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సిఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ రాస్తారోకో వద్దకు చేరుకొని రైతులను సముదాయించారు. దీంతో జిల్లా కలెక్టర్ వచ్చేంతవరకు రాస్తారోకోను విరమించేది లేదని రైతులు మొండికేశారు.ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీలత, ఆర్ఐ సత్యనారాయణ పటేల్ చేరుకొని రైతులను సముదాయించారు. వెంటనే లారీలను పంపించి వడ్లను గోదాములకు తరలించాలని రైతులు రహదారిపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. మార్క్ఫెడ్ డిఎం కు తహసిల్దార్ ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేసింది. రైతులు నేరుగా ఫోన్ లో మాట్లాడి మధ్యాహ్నం వరకు లారీలను పంపిస్తే రాస్తారోకో విరమిస్తామన్నారు. తహసిల్దార్, మార్క్ఫెడ్ డిఎం లారీలు వస్తాయని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను రైతులు ఎట్టకేలకు విరమించారు. ఈ రాస్తారోకో సుమారు గంటపాటు చేయడంతో సుమారు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. సీఐ రవీందర్ నాయక్, ఎస్సై పోలీసులచే ట్రాఫిక్ ను నియంత్రించారు.ఈ రాస్తారోకోలు సర్పంచులు ఆరీపొద్దిన్, సర్వేశ్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ముగ్గురు అంతః రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దేశవ్యాప్తంగా చోరీలకు పాల్పడిన కరడుగట్టిన నేరస్తులు.**

**- దొంగలించిన కారుకు ఫేక్ నెంబర్ ప్లేట్లు, ఫేక్ ఫాస్ట్ ట్యాగ్‌లతో పోలీసులను మభ్యపెట్టే ప్రయత్నం.**

**- ఆదిలాబాద్, కామారెడ్డి, వరంగల్ జిల్లాలలో వరుస చోరీలకు పాల్పడిన అంతః రాష్ట్ర ముఠా అరెస్ట్.**

**- 100% రికవరీ.**

**- దొంగలించిన బంగారం విలువ దాదాపు 46,46,600 లక్షలు.**

**- దాదాపు 33 తులాల బంగారం, 71 తులాల వెండి, ఒక కారు, 4 సెల్ ఫోన్స్, రూ 15,200 వేల నగదు, దొంగతనానికి ఉపయోగించే వస్తువులు స్వాధీనం.**

**- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతః రాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.బుధ వారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

(నిందితుల వివరాలు

1. జైచంద్, తండ్రి గోకుల్ చంద్, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి ఫోన్ బిజినెస్, నివాసం ఇంద్రా క్యాంప్, త్రిలోక్‌పురి, ఈస్ట్ ఢిల్లీ.
2. ప్రేమ్ షాలిక్‌రామ్ ఖత్రి, తండ్రి షాలిక్‌రామ్, వయస్సు 35 సంవత్సరాలు, నివాసం నవ కన్యా నగర్, భారత్‌వాడా పాండి, నాగపూర్, మహారాష్ట్ర.
3. సతేంద్ర గుప్తా, తండ్రి రాజ్‌బహదూర్ గుప్తా, వయస్సు 41 సంవత్సరాలు, నివాసం రాజ్‌నగర్, భిల్‌గావ్, నాగపూర్, మహారాష్ట్ర.)

కేసు వివరాలలోకి వెళితే...

ఈ నెల 23వ తేదీన ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలో జరిగిన చోరీ కేసును పోలీసులు సవాల్‌గా తీసుకొని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ ముగ్గురు నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలో దొంగలించిన స్విఫ్ట్ డిజైర్ కారుకు ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు ఫేక్ ఫాస్ట్ ట్యాగ్ ఉపయోగించి రాష్ట్రాల మధ్య సంచరిస్తూ పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. నిందితులు ఈ నెల 23వ తేదీన రాత్రి ఆదిలాబాద్ పట్టణానికి చేరుకొని శాంతినగర్ ప్రాంతంలో చోరీకి పాల్పడిన తర్వాత అదే రాత్రి ఆర్మూర్ ఇందలవాయి బస చేసి, మరుసటి రోజు కామారెడ్డి జిల్లాలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం 25వ తేదీన హైదరాబాద్ ప్రాంతంలో సంచరించి, 26వ తేదీన వరంగల్ కమిషనరేట్, కాజీపేట పరిధిలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో భారీ చోరీలకు పాల్పడ్డారు. ఈ ముగ్గురు నిందితులు గతంలో హత్య, హత్య యత్నం, రాబరీ, చైన్ స్నాచింగ్ తదితర తీవ్రమైన నేరాలలో కూడా పాల్గొన్న కరడుగట్టిన నేరస్తులుగా, ఎన్నో సార్లు జైలుకు వెళ్లినట్టు గుర్తించడం జరిగింది. ఈ నిందితులను బుధ వారం ఉదయం 8 గంటలకు స్థానిక సిసిఐ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆపకుండా పారిపోతున్న సమయంలో వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన బంగారం విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ 46,46,600 లక్షల విలువ చేస్తుందని తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు :-

బంగారు ఆభరణాలు 331.900 గ్రాములు
వెండి ఆభరణాలు 718.700 గ్రాములు
స్విఫ్ట్ డిజైర్ కారు నెం. యం.హెచ్.-45-ఏ.ఎల్.-0921 01
రూ 15,200/- నగదు.
సెల్ ఫోన్లు 04
ఇనుప రాడ్లు 02
డ్రిల్లింగ్ రాడ్ 01
కట్టింగ్ ప్లేయర్ 01
ఫేక్ నెంబర్ ప్లేట్లు 02
టపారియా 01

రికవరీ వివరాలు :-

ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్
క్రైం నెం. 382/2026 సెక్షన్లు 331(4), 305(ఏ) బి.ఎన్.ఎస్. ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 60.700 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.

వరంగల్ పోలీస్ కమిషనరేట్
కాజీపేట పోలీస్ స్టేషన్, ప్రశాంత్ నగర్, నీట్ ప్రొఫెసర్ ఇంట్లో. క్రైం నెం. 128/2026 సెక్షన్లు 331(4), 305(ఏ) బి.ఎన్.ఎస్. ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 270.700 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 718.700 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం. సుబేదారి పోలీస్ స్టేషన్,విజయ్ పాల్ కాలనీ వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం నెం. 282/2026 సెక్షన్లు 331(4), 305(ఏ) బి.ఎన్.ఎస్. ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 1.900 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.

కామారెడ్డి పోలీస్ స్టేషన్, కామారెడ్డి జిల్లా
క్రైం నెం. 417/2026 సెక్షన్లు 331(4), 305(ఏ) బి.ఎన్.ఎస్. ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 4.600 గ్రాముల బంగారు ఆభరణాలు, స్వాధీనం. ఈ అంతః రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఐ సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, సంజయ్, రమేష్, హనుమంతు, సట్ల శ్రీను, జాకీర్, ఆర్ఎస్ రమేష్, రుక్మారెడ్డి, రాహత్ ఐటి కోర్ సిబ్బంది ఆర్ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ త్రిశూల్ ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఆర్.ఎస్.ఐ గోపి, ఎస్ఐలు అశోక్, సంజయ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలు వాయిదా

**- ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకే వాయిదా వేశాను - ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్**

**- అదిలాబాద్ బీజేపీ నాయకులు డబ్బుతో ప్రజాస్వామ్యాన్ని కూని చేద్దాం అనుకుంటున్నారు - డీసీసీ డా నరేష్ జాదవ్ శ్రీ .**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికను ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష – సతీష్ వాయిదా వేస్తున్న ట్టు ప్రకటించారు, ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించిన పత్రిక సమావేశం లో డీసీసీ డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ.... మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల లో అప్రజాస్వామికంగా వ్యవహారిస్తూ డబ్బుల తో మున్సిపల్ కౌన్సిలర్ కొని రాజకీయాలు చేయాలి బీజేపీ నాయకులు అనుకున్నారని, ఆదిలాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దృష్టి లో ఉంచుకుని ఈ ఎన్నికను వాయిదా చేయడం జరిగిందని, ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ అభివృద్ధి కి చేసింది ఏమి లేదని, ఆదిలాబాద్ కు సిమెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తానని ఉన్న సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మేసి సీసీఐ ఫ్యాక్టరీ నేలమట్టం చేసేసారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ప్రకటించడం మాత్రమే చేస్తోందని రైతుల దగ్గర ధాన్యం కొనుగోలుచేయట్లేదు అని, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా కు ఎంత భారమయినా రైతుల వద్ద జొన్నలు కొనుగోలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులకు సహకరించకపోయినా జిల్లాలోని బిజెపి నాయకులు రైతుల వద్దకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారు అని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ,ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష ,ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , బోత్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ , జైనథ్ పి.ఏ.సి.ఎస్. చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్ , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు గౌలి సంజీవ్ ,ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రైనీ కలెక్టర్ల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ, అదనపు కలెక్టర్లు



గద్వాల మే 27 (విజన్ ఆంధ్ర) : పరిపాలనపై అవగాహన కలిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలపై శిక్షణ కలెక్టర్లు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం శిక్షణ కలెక్టర్లు ఎత్తబోయిన సాయి శివాని(మహబూబ్నగర్), సచిన్ బసవరాజ్ గుత్తూరు(వికారాబాద్), నేలటూరు శ్రీకాంత్ రెడ్డి(నల్లగొండ), పోతరాజు హరిప్రసాద్(కరీంనగర్), పరాసు కుమార్(ఖమ్మం), సురేష్ పామూరి(నిజాంబాద్) జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా పరిపాలనపై ట్రైనీ కలెక్టర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ప్రసిద్ధి చెందిందని, కాబట్టి ఈ ప్రాంతం సీడ్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణగా పేరు పొందిందన్నారు. ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లాగా ఆవిర్భావం తర్వాత అనేక రంగాల్లో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అక్షరాస్యతలో గట్టు మండలం వెనుకబడడంతో ఆ ప్రాంత అభివృద్ధికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ఆయా శాఖలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ ప్రజల నమ్మకాన్ని చురగొనాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గురించి ఎస్పి వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మధు మోహన్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్లు తమ జిల్లాలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తరచు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. జిల్లా పరిస్థితులపై సంపూర్ణంగా అవగాహన కలిగి ఉంటే ఎలాంటి సమస్యలు వచ్చినా సత్వరమే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై అవగాహన ఉండాలని, ఎలాంటి ఒత్తిడిలు ఎదురైనా సమన్వయంతో ఎదుర్కొంటు జిల్లా పరిపాలన కొనసాగించాలన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తోందని, కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ వర్తింపజేసేందుకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులను వంద శాతం కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్లు జిల్లాలో నేరాల పరిస్థితి, ఇతర అంశాలపై అడగగా జిల్లా అధికారులు వాటి గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, పలు శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జిల్లా యంత్రాంగం విఫలం

**- డీఎస్ఓను గుడ్డిగా నమ్ముతున్న కలెక్టర్‌ను వెంటనే బదిలీ చేయాలి**

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి**

**- జేపీసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27 (విజన్ ఆంధ్ర) : ధాన్యం కొనుగోలులో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని బిసి పొలిటికల్ జేపీసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు. బుధవారం పెబ్బేరు మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సివిల్ సప్లయ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ తీరుతో ప్రభుత్వశీ అప్రతిష్ట పాలవుతుందన్నారు. రైతులు ఎన్ని ఎకరాలలో వరి పంట పండిస్తున్నారో, ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందో, వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎక్కడ దింపుకోవాలో అనే ముందస్తు నివేదికలు లేకుండానే డిఎస్ఓ గుడ్డిగా వ్యవహారిం చడం వల్ల నేడు రైతులు హరిగోస పడుతున్నారని దుయ్యబట్టారు. కమిషన్ల కోసం పనిచేస్తున్న డీఎస్ఓ పైసలతో బియ్యం బుక్కుతారా? అనే సందేహాన్ని వెలిబుచ్చారు. 100% సీఎంఆర్ బకాయిలు చెల్లించిన మిల్లులకు ధాన్యం కేటాయించాలని స్వయానా డైరెక్టర్ చెప్పినా జిల్లాలో అమలు కావటం లేదన్నారు.ఇప్పటికైనా కలెక్టర్ గారు మేల్కొని జిల్లాలో 100% సీఎంఆర్ బకాయిలు చెల్లించిన 36 రైస్ మిల్లులకు అనుమతులు ఇచ్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను తక్షణమే పరిష్కరించి, తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇంత జరుగుతున్న డీఎస్ఓను కలెక్టర్ వెనకేసుకురావడం లో ఆంతర్యం ఏమిటని తక్షణమే జిల్లా కలెక్టరును బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే సమీక్షలు నిర్వహించాల్సిన మంత్రి, ఎమ్మెల్యేలు ఇప్పుడు సమీక్షలు నిర్వహిస్తే ఏం లాభమని నిలదీశారు. డీఎస్ఓను సస్పెండ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించినప్పటికీ తన ఆదేశాలను సైతం కలెక్టర్ బేఖాతారు చేస్తుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని అసహనం వ్యక్తం చేశారు. స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ నుంచి అండర్ టేకింగ్ అనుమతి తీసుకోకుండానే, మిల్లులలో ఫంక్షన్ హాళ్లలో ధాన్యం దిగుమతి చేయడం వెనుక బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఇటీవలే జిల్లాలో రెండు రైస్ మిల్లులలో దాదాపు రూ.9 కోట్లకు పైగా ధాన్యం బస్తాలు మాయమైన సంగతి ఆయన గుర్తు చేశారు. మరి ముఖ్యంగా ట్రాన్స్ పోర్ట్ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, జిల్లాలోని తొమ్మిది సెక్టార్లకు సంబంధించి లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టు కేటాయించడంలోనే అతిపెద్ద కుంభకోణం చోటు చేసుకుందని, కుంభకోణం వెనుక అందరి హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు కలెక్టరుకు తెలియకుండానే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టు అప్పగించారా అంటూ, 9 సెక్టార్లలో కలిపి 360 లారీలు చూపిస్తారా అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నాయకులు వివి గౌడ్, శ్రీధర్ రెడ్డి, అఫ్రోజ్, ధర్మేంద్ర సాగర్, హనుమంత్ రెడ్డి, రామన్ గౌడ్, రమేష్, రాజగౌడ్, ఆస్కని రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

- జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్



ఎల్లారెడ్డి పెట, (విజన్ ఆంధ్ర) రాజన్న సిరిసిల్ల మే 27 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు,
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే 27 : జిల్లా ప్రజలకు గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పవిత్ర పర్వదినం త్యాగానికి, విశ్వాసానికి, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ సూచించారు. బక్రీద్ పండుగ మనిషిలో మానవత్వాన్ని, పరస్పర సహకారాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందేశాన్ని అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవ భావంతో ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ దానధర్మాలు, పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం వంటి విలువలను బక్రీద్ పండుగ ప్రతిబింబిస్తుందని కలెక్టర్ చెప్పారు. మానవ సేవే మహోన్నతమైన సేవ అనే భావనతో ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలో శాంతి భద్రతలు, సామరస్య వాతావరణం నెలకొనాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ముస్లిం సోదరులుసంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.అంతేకాకుండా, ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలను పంచుకుంటూ సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. బక్రీద్ పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో రూ.17.50 లక్షలు రసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు.

- కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలు.
- బాధితుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభం.
- ఇచ్చోడ ఎస్.ఎచ్. ఓ .కె. నరేష్ కుమార్



ఇచ్చోడ, మే 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామానికి చెందిన నక్కల రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎస్.హెచ్. ఓ. కె. నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, నిందితుడు జీడిమెట్లకు చెందిన లిఉప్పడి శంకర్లి అనే వ్యక్తి కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఫిర్యాదుదారు కుటుంబ సభ్యుల నుంచి దశల వారీగా రూ.18,50,000/- తీసుకున్నాడు. అనంతరం ఉద్యోగాలు ఇప్పించలేనని చెబుతూ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి కేవలం రూ.1 లక్ష మాత్రమే తిరిగి ఇచ్చి మిగతా రూ.17.50 లక్షలు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఎచ్. ఓ తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మోసాలకు గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. నిందితునిచే బాధింపబడిన ఇతర బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# మేడిగూడలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) పంట కొనుగోళ్లతో పాటు గోదాంలకు తరలించే రవాణా ప్రకియ వేగవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాత్నాల మండలం మేడిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కేంద్రానికి వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు సూచనలు చేస్తూ, మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకువచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, గిడ్డంగులకు తరలించేలా రవాణా చర్యలు వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామ్ ప్రసాద్, తహసీల్దార్ జాదవ్ రామారావు, ఎంపిడిఓ వెంకటరాజు ,ఏవో రాథోడ్ కైలాష్, సర్పంచ్ లక్ష్మీ భాయి, స్థానిక మార్కెట్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలును వేగవంతం చేయాలి



- కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి జొన్నల కొనుగోళ్లు, రవాణా ఏర్పాట్లపై ఆయన సంబంధిత అధికారులతో అత్యవసర గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జొన్నల రవాణా, గిడ్డంగుల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ చిత్రు, మార్క్ ఫెడ్ డిఏం మహేష్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్, రవాణా, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రాష్ట్రంలోనే మహిళా శక్తి భవనాల నిర్మాణంలో సిరిసిల్ల జిల్లా ముందంజ





గంబీరావుపేట రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు కాలనీలో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ప్రారంభించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, మహిళా సంఘాల సభ్యులు తమ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ సమాజంలో జరుగుతున్న అంశాలపై చర్చించుకోవాలని, ఒకరికొకరు ఆలోచనలు పంచుకోవడం ద్వారా అవగాహన పెరుగుతుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 113 ఇందిరా మహిళా శక్తి భవనాలకు అనుమతులు మంజూరు చేయగా, 103 భవనాలు గ్రౌండింగ్ పూర్తిచేసుకుని వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. ఈ విషయంలో రాష్ట్ర స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిగా రాజేశ్వర్ రావు కాలనీలో మహిళా శక్తి భవనం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. తక్కువ సమయంలో నిర్మాణం పూర్తి చేసిన అధికారులను, మహిళా సంఘ సభ్యులను అభినందించారు. మహిళా సంఘాలు కేవలం రుణాల వ్యవహారాలకు మాత్రమే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సమావేశానికి మండల స్థాయి అధికారులను ఆహ్వానించి, వారి సలహాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతా పరిష్కారం కోసం కృషి చేస్తా

## సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ శ్రీ కేకే మహేందర్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట (విజన్ ఆంధ్ర ) మే 27 : ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐకెపి వివోఏ ల సమస్యలను మంత్రివర్యులు సీతక్క కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకపోతా పరిష్కారం కోసం కృషి చేస్తానని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు, తెలంగాణ ఐకెపి వివోఏ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఐ కెపి వివో ల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున నిరాహార దీక్షలు చేపట్టారు, ఈ విషయం తెలుసుకున్న కేకే మహేందర్ రెడ్డి వారి దగ్గరికి వెళ్లగా వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షురాలు కొప్పుల రమ ఉపాధ్యక్షురాలు దొమ్మాటి రేణుక కార్యదర్శి నాయిని నీలిమ కోశాధికారి ఆడెపు శోభారాణి సహాయక కోశాధికారి తాటికొండ లావణ్య లు ఆయనకు అందజేశారు, మీ సమస్యల సాధన కోసం నిరాహార దీక్షలు చేపట్టడం న్యాయ బద్దమే అయినప్పటికి ప్రభుత్వం వద్ద నిధులు లేక మీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు, గత ప్రభుత్వ హాయంలో వి ఓ ఏ లు సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ఆయన గుర్తు చేస్తు తాము అధికారంలో ఉన్నప్పటికీ మీ సమస్యల సాధన కోసం తాము కృషి చేస్తామన్నారు, మీ సమస్యలు పరిష్కరించేది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ఆయన అన్నారు, ఆయన వెంట ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగం గౌస్ , మండల పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య , ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండు రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి మరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, జనార్ధన్ రవి యాదవ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ , మెండే శ్రీనివాస్ యాదవ్. షకీల్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ జిల్లా , మండల నాయకులు అన్ని విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే27 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,డడ. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న ప్రధాన వేడుకల కోసం ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. వేడుకల ప్రాంగణంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. అలాగే వేదిక అలంకరణలు, జాతీయ పతాక ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్ నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన పురోగతిని ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖలు తమ విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 27..జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫైర్ శాఖ, సఖి, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓ మహేశ్వర్ డిసిపి వెంకటరమణ ,పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం







నిజామాబాద్, మే 27: ( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 27,(విజన్ ఆంధ్ర); జనగణనలో భాగమైన ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం దిలావర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జనగణన సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ జనగణనలో అత్యంత కీలకమైన ఘట్టమని, దీనిని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలు, ఇప్పటివరకు పూర్తయిన ఇండ్ల వివరాలను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో అడిగి వాకబు చేశారు. ప్రజల నుంచి సేకరించే సమాచారం ఖచ్చితత్వంతో ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ స్థానికులతో మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధిలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజాప్రయోజనార్థం వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలంతా ఎన్యుమరేటర్లు అడిగిన వివరాలను ఖచ్చితంగా అందించి, జనగణన ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో జనగణన సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేర్యాల వీరన్న పేట గల రైసులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతిని 27 మే : వరిధాన్యం దిగుమతికి యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో గల శివ సాయి బాలాజీ రైస్ మిల్, ముస్యాల గ్రామ శివారులోని శ్రీ రేణుక బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీలో దిగుమతి ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూమిల్లులలో దాదాపు 30 వాహనాల ధాన్యం దిగుమతికి తయారుగా ఉందని వాటిని యుద్ధ ప్రతిపాదకన దిగుమతి చేసుకోవాలనీ, మిల్లులో దిగుమతి జాప్యం కావడం వల్లే కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఏర్పడిందని దయచేసి ఎక్కువ పాయింట్లు పెట్టి వాహనాల దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని మిల్లర్ యజమానులను తెలిపారు. గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను, అలాగే ధాన్యం దిగుమతికి పలు గోదాములను అన్వేషణ చేయాలని స్థానిక తహసీల్దార్చూసుకోవాలనిఆదేశించారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ సర్కిల్ భూముల అవకతవకలపై లోకాయుక్త ను ఆశ్రయించిన సామజిక కార్యకర్త



బోడుప్పల్,మే 27(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే 65 లోని భూముల రిజిస్ట్రేషన్, నిర్మాణపు అనుమతులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కోరుతూ సామాజిక కార్యకర్త మరాటి మల్లేష్ బుధవారం లోకాయుక్త ను ఆశ్రయించాడు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ సర్వే నెంబరు 65 లో ఒక స్థలం విషయంలో తప్పుడు పత్రాలను ఉపయోగించి రిజిస్ట్రేషన్లు చేయించడంతో పాటు నిర్మాణపు అనుమతులు పొందారనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం అంశంలో పూర్తి నష్టం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# పేద మహిళలకు వరంగా ఇందిరమ్మ చీరలు..



సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర) : పేద మహిళలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు వరంగా నిలుస్తున్నాయని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. పేద కుటుంబాల మహిళలు పండుగలను ఆనందంగా జరుపుకునేందుకు ఇందిరమ్మ చీరల పథకం ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రా రెడ్డి, బంటు చోక్కయ్య గౌడ్, వార్డ్ ఆఫీసర్ సైదా, ఆర్ పి రేణుక, నాగలక్ష్మి, నాయకులు జానయ్య, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ నూతన ఆర్డీవో వెంకటేష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ములుగు ఆర్డీవోగా విధులు నిర్వహించిన వెంకటేష్ బదిలీపై హనుమకొండ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌కు కార్యాలయ ఉద్యోగులు, అధికారులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాలాల విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. మే 27 :(విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ లో జరుతున్న పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నాల విస్తరణ పనులలో భాగంగా రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ .ఎన్. డి. పి. ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టబోయే నాల విస్తరణ పనులను వేగంగా చేయాలని,పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని . తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ .ఎన్. డి. పి. ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ ధీరజ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ మోసాలు చేసిన వాళ్లు.. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లపై డ్రామాలా?

## లబ్ధిదారుల మధ్య నుంచే కేటీఆర్‌కు సవాల్ విసిరిన మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప



బోడుప్పల్, మే 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ మోసాలు చేసిన వాళ్లుడ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లపై డ్రామాలు అడుతున్నారని మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప అన్నారు. బుధవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ ,అంబేద్కర్ నగర్ కాలనీలలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ లతో కలిసి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రాంతాలను సందర్శించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇండ్ల లబ్ధిదారులతో కలిసి మాట్లాడిన ఆయన కేటీఆర్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్కాడుతూ హైదరాబాద్‌లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదని కేటీఆర్ మాట్లాడటం పూర్తిగా అవాస్తవం. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఇళ్లు కనిపించడం లేదా? కనిపించకపోతే రాజకీయ కళ్లజోడు మార్చుకోవాలని విమర్శించారు. పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని ఆరోపించారు. వేలాది కుటుంబాలకు ఆశలు చూపించి చివరకు నిరాశపరిచిన నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అబద్ధాల ప్రచారం చేయడం దారుణమని మండిపడ్డారు. మేడ్చల్ నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొంటూ, "కేటీఆర్ కావాలంటే ప్రతి కాలనీకి తీసుకెళ్లి చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో నెరవేరని హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కూడా తమకు ఇళ్లు మంజూరై నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇళ్లు లేవని చెప్పడం పేదలను, లబ్ధిదారులను అవమానించడమే అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు



నిర్మల్ జిల్లా,మే 27,(విజన్ ఆంధ్ర); జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. "నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిలో 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్' ప్రారంభించిన జేడి లక్ష్మీనారాయణ




తిరుపతి : క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలమని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. దేశంలో ఐఐటీ–జేఈఈ, నీట్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న రెసోనెన్స్ విద్యాసంస్థలు తిరుపతిలో హోటల్ ఇష్టా వేదికగా బుధవారం 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్'ను జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుపతిలో ఫౌండేషన్ కోచింగ్‌ను అందుబాటులోకి తీసుకు వస్తున్న రెసోనెన్స్ విద్యా సంస్థలను అభినందించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి రెసోనెన్స్ కట్టుబడి ఉందన్నారు. ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ఐఐటీ–జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవడానికి సహాయపడుతుందన్నారు. గత రెండు దశాబ్దాలుగా రెసోనెన్స్ 87 నగరాల్లోని 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షలకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, ఇందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు, టాప్ మెడికల్ కాలేజీలలో ప్రవేశాలు పొందారన్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఐఐటీ–జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలకు సమగ్రమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, ఫలితాల ఆధారిత విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిరంతర విజయాలకు, విద్యా నైపుణ్యానికి రెసోనెన్స్ విద్యాసంస్థలు ఒక చిహ్నంగా మారాయన్నారు.

# సుమారు టన్ను పైన ఇసుక నష్టపోతున్నాం..

- డబ్బులు ఎక్కువ...ఇసుక తక్కువ..
- మా నష్టాన్ని ఎవరు పూడ్చుతారు..?
- బత్తా డిమాండ్ చేస్తున్న డ్రైవర్లు... ఇవ్వకుంటే బెదిరింపులు..
- చెల్లించిన డబ్బులకు రావాల్సిన ఇసుక రావడం లేదంటూ బిల్డర్ల ఆందోళన..



సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలు చేసుకునేందుకు ఇసుకను ఆన్లైన్లో బుక్ చేస్తే ఆన్ లైన్ లో చూపించిన వెయిట్ రావడం లేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బిల్డర్ ఫారూఖ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఆన్లైన్లో బుక్ చేసుకునే సమయంలో ఐదు టన్నుల ఇసుకకు 4319 రూపాయలు చెల్లించామని కానీ మాకు మూడున్నర నుంచి నాలుగు టన్నులు మాత్రమే ఇసుక రావడంతో సుమారు టన్నుపైన ఇసుక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డబ్బులకు సరిపడా ఇసుక రాకపోవడంతో ట్రిప్పుకు వెయ్యి రూపాయల చొప్పున తాము 500 ట్రిపుల వరకు ఇప్పటి వరకు బుక్ చేసుకొని దిగుమతి చేసుకన్నామని సుమారు 5 లక్షల రూపాయలు నష్టపోయామని అన్నారం ఆన్లైన్లో చూపించిన ధరను మేము చెల్లిస్తున్నప్పుడు మాకు రావాల్సిన వెయిట్ ఇసుక ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బుధవారం తమ వద్దకు మూడు ట్రాక్టర్లు రాగా వెయిట్ వేయిస్తే మూడు ట్రాక్టర్లలో కూడా టన్నుకు పైగా ఇసుక తక్కువగా ఉందన్నారు. ఇసుక తక్కువ వస్తుందని నిరూపించేందుకు వే బ్రిడ్జ్ కాంటాలు కూడా వేయించి పరిశీలించామన్నారు. ఇది కాకుండా ఇసుక తీసుకువచ్చిన డ్రైవర్లు 200 రూపాయల బత్తా డిమాండ్ చేస్తున్నారని బత్తా ఇవ్వకుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తాము ఆన్లైన్లో చూపిన డబ్బులు చెల్లిస్తున్నప్పుడు డ్రైవర్లకు బత్తా ఎందుకు ఇవ్వాలని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి ఇసుక ఎందుకు తక్కువ వస్తుందో తగిన విచారణ చేసి మాకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో పాటు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారి వెంట తాఫీ పనివార్ల సంఘం అధ్యక్షులు వల్దాస్ శ్రీను,సాజిద్ ఖాన్,ఇతర బిల్డర్లు మేస్త్రీలు ఉన్నారు.

# ఇందిరమ్మ మహిళ శక్తి చీరలతో మహిళల్లో ఆనందం..



సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోందని 18వ వార్డు కౌన్సిలర్, డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు మహిళలకు పండుగ కానుకగా ప్రభుత్వం చీరలను అందిస్తోందని తెలిపారు. ప్రతి మహిళకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తపస్ బడిబాట పోస్టర్ విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



కామారెడ్డి బ్యూరో మే 27 (విజన్ ఆంధ్ర)ం: కామారెడ్డి జిల్లా కేంద్రంలో తపస్ అసోసియేషన్ బడిబాట పోస్టర్ను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ తపస్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ నైతిక పరమైన విద్య పిల్లలందరికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి పుల్గం రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు ,రాజశేఖర్ మండల బాధ్యులు దత్తాచారి , స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ' జస్టిస్ ' కేజీ బాలకృష్ణన్ కి తన నివేదికను సమర్పించిన ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడినటువంటి ప్రత్యేక కమిటీ చైర్మన్ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కి న్యూడిల్లీలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ తన నివేదికను సమర్పించడం జరిగింది. 200 పైగా పేజీలతో కూడిన ఈ నివేదికలో దళిత క్రైస్తవులకు సంబంధించిన విద్యా,వైద్య, సామాజిక ,సాంస్కృతిక , ఆర్థిక పరిస్థితులను పేర్కొంటూ వారికి ఎస్సీ హోదా మరియు రాజ్యాంగ హక్కులను కల్పించాలని కమిటీకి ఎమ్మార్పీఎస్ తరుపున విజ్ఞప్తి చేశారు. అలాగే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు మరియు సామాజిక వివక్షత , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఇతర అంశాలు ,కుల వ్యవస్థ ప్రభావం మొదలగు అంశాలను ఈ నివేదికలో పొందుపరిచి సుదీర్ఘ కాలంగా నలుగుతున్న సమస్య పరిష్కారం కోసం కమిటీ ముందు కొన్ని ప్రతిపాదనలు పెట్టడం జరిగింది.

# నిరుద్యోగార్థులకు ఉద్యోగ అవకాశాలు

- వికారాబాద్ ప్రభుత్వ ఏ.టీ.సీ/ ఐ.టీ. ఐలో ఉద్యోగాలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : 2026 మే 29 శుక్రవారం జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ ఆర్ నరేంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళా నందు ఐటీసీ లిమిటెడ్, కేఎల్ గ్రూప్, మహేంద్ర అండ్ మహేంద్ర జహిరాబాద్, గ్యాంట్రిక్స్, మొదలవు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు. ఈ యొక్క ఉద్యోగాలకు ఎస్ ఎస్ సి, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వాళ్లు అర్హులు. ఈ అవకాశాన్ని మన వికారాబాద్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని మనవి చేస్తున్నాం, సంప్రదించవలసిన నెంబర్ 9177472488

# వి హబ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అధికారులతో కలిసి పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : బుధవారం దామర మండలం ల్యాదేల్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వి హబ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే పరకాల ఇందిరా మహిళా సమాఖ్య బిల్డింగ్ కు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని,వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధికి ముందుకు సాగాలి అన్నారు. మహిళా సాధికారితే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డిబ్యూరో,మే,27( విజన్ ఆంధ్ర ) : రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న ధాన్యం తడిచిందా లేదా అన్న విషయాన్ని స్వయంగా పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని,జిల్లా యంత్రాంగం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే లారీలతో పాటు అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ఏవేని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జీలకు సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ధాన్యంకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంగారెడ్డి తహసీల్దార్ జయరాం ఉన్నారు.

# మహిళల మొఖంలో చిరునవ్వు చూసేందుకే ఇందిరమ్మ చీరల పంపిణి..



సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర) : మహిళల ముఖంలో చిరునవ్వు చూసేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చీరలను ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా వారం రోజుల కార్యక్రమంగా తీసుకొని పంపిణీ చేస్తున్నట్లు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత , పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22, 23 వార్డులలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లగిరి అలివేలు, వల్దాసు లక్ష్మి లతో కలిసి లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు.బడుగు బలహీన వర్గాలు దళితుల ఆశాజ్యోతి ఇందిరమ్మ అని ఆమెను అందరూ అమ్మ అనే పిలుస్తారని అలాంటి అమ్మ పేరున చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 38,500 చీరలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని ఇంకా కావాలంటే వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నమైన పాలపిట్ట రంగు ధరించి మహిళలు వస్తుంటే చూసేందుకు రెండు కళ్ళు సరిపోవు అన్నారు. ఇందిరమ్మ చీరలను అందరికీ పంపిణీ చేయాలని ఆలోచనతోనే ఆలస్యం జరిగిందని అయినప్పటికీ ఈరోజు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు ఆర్పీలు ప్రతి మహిళకు చీర అందేలా బాధ్యత తీసుకొని పంపిణీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు డైరీ ఫామ్ లో గోదాములు రైస్ మిల్లుల నిర్వహణను అప్పగించనున్నట్లు తెలిపారు. మహిళ ఓ శక్తి కాదని ఆలోచన ఉన్న వ్యక్తి అని మహిళ మాత్రమే కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తుందన్నారు. సూర్యాపేటలో 27 వేల మహిళా సంఘాలు 95 నుంచి 100 మంది ఆర్పీలు పనిచేయడం ఇక్కడ మహిళల్లో ఉన్న చైతన్యానికి నిదర్శనం అన్నారు. మీ దామన్న బిడ్డగా నేను ఇక్కడే అందరికీ అందుబాటులో ఉంటున్నానని ఏ అర్ధరాత్రి ఆపద వచ్చి తట్టిన ఆడపిల్లలకు అండగా కొట్లాడుతానన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, టిఎంసి శ్వేత, సువర్ణ, ఉమా, జూనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**- సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత**




హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని డీసీపీ ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కాజీపేట, హన్మకొండ ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావు తో పాటు సెంట్రల్ జోన్ పరిధిలోని ఇన్స్ స్పెక్టర్లు అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకేపీ వివోఏల సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం



వేములవాడ రాజన్న సిరిసిల్ల, మే 27 (విజన్ ఆంధ్ర): వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న ఐకేపీ, వివోఏల నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. వేములవాడ అర్బన్, రూరల్ మండలాలకు చెందిన వివోఏలు చేపట్టిన ఆందోళన శిబిరాన్ని సందర్శించిన ఆయన, వారి డిమాండ్లు న్యాయసమ్మతమైనవని పేర్కొన్నారు. వివోఏలకు రూ.20 వేల వేతనం అమలు చేసి, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బీమా సౌకర్యం, ట్యాబ్ మరియు నెట్ సదుపాయం కల్పించడంతో పాటు అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 58లో సవరణలు చేయాలని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, సర్పంచులు ఊరడి సునీత-రాజిరెడ్డి, ముత్త సంజన-మహేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ సర్పంచ్ సుమన్, దేవరాజు, గోపు మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో నిర్మించనున్న పెద్దమ్మ తల్లి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ద్వారా మంజూరైన రూ.46 లక్షల నిధులతో ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆది శ్రీనివాస్, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు తొమ్మిది దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరై, టెండర్లు పూర్తవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం జరిగిందని, ప్రస్తుతం కూడా అదే విధంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, సమ్మక్క-సారక్క, బాసర, భద్రాచలం ఆలయాల అభివృద్ధితో పాటు గోదావరి పుష్కరాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలి

**- రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**- కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం**

**- తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర వెంటనే ఇవ్వాలి**

**- రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది**

**- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**



జనగామ,మే27(విజన్ ఆంధ్ర): జనగామ నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉంచిన ధాన్యం, మక్కలు నిన్న కురిసిన అకాల వర్షాల తో పూర్తిగా తడిసిపోయాయి అని, రైతులు తీవ్రంగా నష్టపోయారని, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా సందర్శించినప్పుడు బస్తాల కొరత, ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం, కూలీల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారులకు పలుమార్లు తెలపడం జరిగిందని, అలాగే అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో కనీసం తార్పాలిన్లు, గోనె సంచులు, రవాణా సౌకర్యాలు వంటి ప్రాథమిక ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కేవలం జనగామ నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్నదని, నెల రోజులుగా రైతులు ధాన్యపు రాశుల వద్ద కాపలా కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లే వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రైతు కష్టానికి విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజను తేమ శాతంతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు, అధికారులు కలిసి క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు, హమాలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాం అని లేనిపక్షంలో రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# బాలసదనం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-మీ సేవా దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలి**

**- తహసీల్దార్ కార్యాలయాల్లో మధ్యవర్తులకు చోటు లేదు**

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే-27(విజన్ ఆంధ్ర) : ఈనెల 29న జరగనున్న బాలసదనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సుల్తానాబాద్‌లోని బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాలసదనం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అక్కడ నివసించే చిన్నారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మీ సేవా ద్వారా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో బి.డబ్ల్యు.ఓ. వేణుగోపాల్, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరోద్దీన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు

**- ధాన్యం తరలింపును త్వరగా పూర్తి చేయాలి**

**- తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం**

**- వాతావరణ ప్రతికూల ప్రభావంతో అకాల వర్షాలు**

**- కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట (ఎ) మండలాల్లో అధిక వర్షపాతం**

**- ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో. (04) వేల క్వింటాళ్ల తడిచిన ధాన్యం ఉన్నట్లు నివేదికలు**

**- బాయిల్డ్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు**

**- 59 వేల 227 మంది రైతులు నుండి**

**- 2,76,776.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**- 39,879 రైతులకు గాను. 441.15 కోట్ల రూపాయలు ఎకౌంట్లోలో జమ**

**- 18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది**

**- రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు చేపట్టాలి**

**- హమాలీలను పెంచి లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**- టోకెన్ల వారీగా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు, ట్రక్ షీట్, ఓపీఎంఎస్ నమోదులు పటిష్టంగా జరగాలి**

**- రైతులకు జిల్లా కలెక్టర్ భరోసా**



విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో

తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం రైతులకు కలెక్టర్ భరోసా కల్పిస్తూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అకాల వర్షాలు పడుతున్నాయని ,రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉందని క్షేత్రస్థాయిలో. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్. అధికారులను ఆదేశించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలోని తాసిల్దార్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో కలిసి కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో. జిల్లాలో వర్షం. పడడం జరిగిందని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో. (04) వేల క్వింటాళ్ల తడిచిన ధాన్యం ఉన్నట్లు నివేదికలు అందించడం జరిగిందన్నారు. కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట,( ఏ) మండలాల్లో అత్యధిక వర్షపాత నమోదయిందని ఈ మండలాల్లో ధాన్యం కేంద్రాలలో తడిచినట్లు వివరించారు. తడిసిన ధాన్యానికి కొనుగోలు చేసే విధంగా బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని రైతులెవరు అధైర్యపడవద్దని కలెక్టర్ తెలిపారు.ఇప్పటివరకు 59 వేల 227 మంది రైతులు నుండి 2,76,776.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి . 39,879 రైతులకు గాను. 441.15 కోట్ల రూపాయలు ఎకౌంట్లోలో జమ చేశామని,18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందని వివరించారు. వాతావరణ ప్రతికూల ప్రభావం నేపథ్యంలో రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అవగాహన కల్పిస్తూ ధాన్యం వర్షానికి తడవకుండా రక్షించుకునే విధంగా టార్పోలిన్సు అందుబాటులో ఉంచాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎగుమతి వేగాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ జారీ నుంచి మిల్లులకు తరలింపు వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. టోకెన్ పొందిన రైతుల సంఖ్య, ప్రతి టోకెన్‌కు అనుగుణంగా ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ధాన్యం నిల్వలు, గన్ని సంచుల లభ్యత, కాంటా పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ధాన్యం బస్తాల వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రతి మిల్లుకు ఏ సమయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్పటివరకు మొత్తం ఎన్ని లారీలు వెళ్లాయో, ట్రక్ షీట్‌లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కళ్లాల్లో ధాన్యం నిల్వలో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమోదయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చేయాలని ఆదేశించారు. ధాన్యం తేమ (వీశీఱర్‌బతీవ) శాతాన్ని టోకెన్ వారీగా నమోదు చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ గూగుల్ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ రామకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారులు నిత్యానంద్, జగదీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ నేపథ్యంలో మసీదులు, స్లాటర్ హౌస్‌ల తనిఖీ

**- ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**- వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**




గోదావరిఖని మే-27(విజన్ ఆంధ్ర) గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బక్రీద్ పండుగ సందర్భంగా భద్రతా, పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షిస్తూ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సంబంధిత వెటర్నరీ వైద్యుడు డాక్టర్ ప్రసాద్‌తో కలిసి బుధవారం మసీదులు, స్లాటర్ హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రం లేకుండా పశువులను వధించరాదని స్పష్టం చేశారు. అలాగే వధ ప్రక్రియలో పరిశుభ్రత, ప్రజారోగ్య ప్రమాణాలు, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.

## ముస్లిం సామాజిక వర్గానికి బక్రీద్ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రార్థనలు సజావుగా సాగేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పండుగ రోజున ఈద్గాలు, మసీదుల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి, వస్తువును గమనించినా, జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలాంటి సమాచారం ఏదైనా తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, డయల్ 100ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విత్తన బంతులతో పచ్చదనానికి సేవ చేస్తున్న ప్రకృతి ప్రకాష్, బ్లెసిలకు సత్కారం



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పర్యావరణ ప్రేమికులు ప్రకృతి ప్రకాష్, బ్లెసిల చేపడుతున్న పచ్చదనం కార్యక్రమాలను గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి అభినందించారు. బుధవారం లోక్ భవన్‌లోని సుధర్మ కార్యాలయంలో ఆయనను కలిసిన ప్రకృతి ప్రకాష్, బ్లెసిల విత్తన బంతుల తయారీ ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని వివరించారు. పచ్చదనం పెంపులో విత్తన బంతుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, తాము తయారు చేసిన విత్తన బంతులను ప్రదర్శించారు. వారి సేవా భావం, పర్యావరణంపై ఉన్న అంకితభావాన్ని ప్రశంసించిన శశికిరణాచారి, వారిని శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా జిల్లాలో 1,100 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నష్టం , కలెక్టర్ కు వివరించిన అధికారులు

- జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ
- ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ



కామారెడ్డి బ్యూరో మే 27 (విజన్ఆంధ్ర) : అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15 లారీల దాన్యం దించుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కంచర్ల లింగం, అదనపు కలెక్టర్ విక్టర్ ,సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

- తడిపొడి చెత్త వేర్వేరుగా సేకరణ తప్పనిసరి
- ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ ఆదేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముందుగా గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా 56వ డివిజన్‌లోని గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమంలో భాగంగా చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త లేకుండా పరిశుభ్రంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. అనంతరం 53వ డివిజన్ ఆదర్శ్ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాలసముద్రంలో ఉన్న వెహికిల్ షెడ్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా తడిపొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు 100 శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మీథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సీఎంఓహెచ్ డాక్టర్ రాజారెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్ష వర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్సై భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ ఆరా

- వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం,
- పీహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి,
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్,



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 27 అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ బుధవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఎన్ఎం కిట్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కిట్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సేవలకు ఉపయోగించే సామగ్రి గురించి సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం కిట్టులో పాము కాటు, కుక్క వ్యాక్సిన్ లు, పిల్లలకు అందించే వ్యాక్సిన్లు ఉన్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటున్నారా, మందులు సరిపడా ఉన్నాయా, రోగులకు ఎలాంటి ఇబ్బందులుఎదురవుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైద్య అధికారులను హెచ్చరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ); మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ IPS మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని పోలీస్ సిబ్బందికి ఆయన చెప్పారు. దూర ప్రాంతాల నుండి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ, యువతను గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందన్నారు. గ్రామ స్థాయిలో రాత్రి పహారా (నైట్ పట్రోలింగ్) విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే తమ పరిధిలో ఉన్న హోటల్స్, లాడ్జ్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. గంజా వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గంజా సంబంధిత సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ IPS ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అంజలి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్..**
**రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ IPS మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని పోలీస్ సిబ్బందికి సూచించిన ఎస్పీ,దూర ప్రాంతాల నుండి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు ప్రస్తుత ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమావేశమైన ఎస్పీ గారు మాట్లాడుతూ, యువతను గంజా వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందన్నారు. గ్రామ స్థాయిలో రాత్రి పహారా (నైట్ పట్రోలింగ్) విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే తమ పరిధిలో ఉన్న హోటల్స్, లాడ్జ్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. గంజా వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గంజా సంబంధిత సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ IPS ప్రజలను కోరారు.

# పారదర్శకంగా పనులు నిర్వహించాలి

- నాణ్యతతో పనులు పూర్తి చేయాలి
- ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): 27 జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండలం లోని కొండనాగుల గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న రోడ్డు చదును పనులను హేమంత్ కేశవ్ పాటీల్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి పనుల పురోగతిని ఆయన నేరుగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొండనాగుల గ్రామం లో పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కూలీలతో ఆప్యాయంగా మాట్లాడారు. రోజువారీ హాజరు నమోదు, కూలి చెల్లింపులు సమయానికి అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడి పనిస్థలాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన పథకమని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు చదును, చెరువుల అభివృద్ధి, వాననీటి సంరక్షణ వంటి పనులు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను సూచించారు. రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. గ్రామస్తులు కూడా పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామ రహదారుల అభివృద్ధితో రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి తాహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

- ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు,
- అధికారులు,మిల్లర్ల సమన్వయంతోనే ధాన్యం కొనుగోళ్లు సజావు,
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 27 జిల్లా లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులకు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి జిల్లాలోని కొనుగోలు పరిస్థితులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకుతీసుకువస్తున్నందున, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, హమాలీ, లోడింగ్, రవాణా వంటి అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో "తాలు తరుగు" పేరుతో రైతులకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే తేమ శాతం, నాణ్యత అంచనా వేయాలని, అదనపు కోతలు విధించడం లేదా రైతులను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయడంసహించబోమన్నారు. ఇటీవల జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా సమయానికి లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో పాటు సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- ధాన్యం రక్షణకు చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మే 28(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సుజాతనగర్ రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలించేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్, రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో ప్రేమ్ కుమార్, డీఎం సతీష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిణి, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ కాన్పులు పెంచాలి

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్



కొత్తగూడెం బ్యూరో మే 28(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, గర్భిణీల రిజిస్టర్లు, టీకాల కార్యక్రమ అమలు తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణీలకు ఈ డి డి క్యాలెండర్ ప్రకారం ప్రసవ తేదీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి గర్భిణికి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవడంతో పాటు పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తల్లి, శిశు మరణాలను తగ్గించేందుకు హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ORS ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రాబోయే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి మైక్రో ప్రణాళిక సిద్ధం చేసి, ఐదేళ్ల లోపు పిల్లల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ఇంటింటికి వెళ్లి 0 నుండి 5 సంవత్సరాల పిల్లల కోసం సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రజలు పరిశుభ్రత పాటించడం, మరుగుదొడ్లు వినియోగించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఎమ్ ఎల్ హెచ్ పి, రాధిక హెచ్ వి, నర్సింగ్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్షీణిస్తున్న విలువలు. దిగజారుతున్న సమాజం

## ఈ సంఘటనలపై కఠిన చర్యలేవి?

తెలంగాణలో సభ్య సమాజంతలదించుకునేలా విద్యార్థులు మొదలుకొని టీచర్ల వరకు ఏదో విధంగా జీవితంలో మోసపోతూ మనకంటికికనబడుతున్న కథలెన్నో.వీటికిచరమగీతం పాడేది ఎవరు మహిళలకు ప్రత్యేకంగా రక్షణ కల్పించిన అప్పటికి.ఏదో ఒకచోట ఏదో ఒక వింత సంఘటన జరుగుతూ వస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి.పదిసంవత్సరాల పాపని సైతం వదలని కాలాంతకులు నేటి సమాజంలో కఠిన శిక్షలు లేకపోవడం వలన తిరిగిఇలాంటిసంఘటనలుజరుగుతున్నాయని. కొంతమంది భావిస్తున్నారు ముద్దుపెట్టుకుంటున్న విద్యార్థులు!పెళ్ళిపీటలపై ముద్దులాడుకుంటున్న వధూవరులు !! వివాహవేదికపై నాట్యం చేస్తున్న వధువు ! కల్యాణమండపంలో వధువును కొడుతున్న వరుడుపబ్బులోపోట్లాడుకుంటున్నయువతీయువకులు !నడివీధిలో నవ్వులపాలవుతున్న మద్యపాన ప్రియులు !! పట్టపగలు ప్రాణం తీస్తుంటే పట్టించుకోని పౌరులు! ఫోను నొక్కుకుంటూ నాకెందుకనుకుంటున్న ప్రజలు!!ప్రియురాలిని పొడిచి చంపుతున్న ప్రియుడు !ప్రియుడి గొంతుకోస్తున్న ప్రియురాలు!! రోజుకొకరిని చంపుకుంటూ పోతే సభ్య సమాజంలో ఇక మిగిలేది ఎవరు? అందరి పెద్దల సమక్షంలో ఏడు అడుగులు నడిచి మూడు ముళ్ళు వేసి అందరి ముందు ఘనంగా పెళ్లి జరుపుకున్న భర్త సైతం భార్యతో వ్యభిచారం చేయిస్తున్న రోజులు వచ్చాయి అనడంలో అతిశక్తి లేదు. మహిళలలో ప్రవర్తన మారిందని ప్రియుడితో భర్తను ఉంచుకున్నోడుతో భర్తను చంపిస్తున్న భార్య!! అనునిత్యం పేపర్లోనూ టీవీలలోనూదర్శనమిస్తున్నాయినెలలపిల్లను నేలకేసి కొడుతున్న తండ్రి! ఆడపిల్లని చెత్తకుప్పలో వేస్తున్న తల్లి !! తల్లితండ్రులను తరిమికొడుతున్న తనయులు! ఆస్తిలేదని వెళ్లగొడుతున్న వారసులు వేరేకులంవాడిని వివాహమాడిందని సోదరిని సంహరిస్తున్న ఈరోజుల్లో చదువు సంస్కారం ఎక్కడ పోతుంది కన్న తండ్రి సైతం కూతుళ్ళను హతమార్చిన సంఘటనలు లు సమాజానికి కన్నతండ్రులు ఏమి నేర్పిస్తున్నట్టు. తోబుట్టుతమ్ముడు సహోదరులుమరోమతంవారిని మనువాడాడని మట్టుబెడుతున్న రోజులు వచ్చాయి బంధువులు !! వెల్లువవుతున్న విడాకులు! వీచేనా విలువల వీచికలు !!పేట్రేగిపోతున్న పదవీకాంక్ష!ఫలించేనా ప్రజల ఆకాంక్ష!! ఆధునికత అవధులు దాటిపోతుంది! అనుభవం పరిధులు మించిపోతుంది!! వ్యక్తిగత స్వేచ్ఛ విశృంఖలమయ్యింది! విశృంఖలత వెర్రి తలలు వేస్తుంది !!అన్యాయం న్యాయం విషయానికొస్తే చంపడానికైనా వెనుకంజ వేయడం లేదు భార్యను భర్త భర్తను భార్య మరియు భూమికొనుగోలువిషయంలోనూ పంచుకునే విషయంలోనూ సంపు కోడలు ఒక ఉల్లిపాయను కోసిన రీతిలో జరుగుతూనే అని చెప్పుకోవచ్చు ఇదేవిధంగారాష్ట్రంలోఅక్రమాలుఅంబరమంటాయి!!నేరాలునింగినిఆకతాయిలుఅమ్మాయిలను మానభంగాలు చేయడ ఏదో ఒక జిల్లాలో అనునిత్యం మనం చూస్తూనేఉన్నాఘోరాలుగొప్పలుపోతున్నాయిఅలముకుంటున్న అరాచక రీతులుఆందోళనకలిగిస్తున్న ఆటవికతాగమన సూచికలు!!విశృంఖలత సోపానాలపైజీవనగతులు ! వికారం కలిగిస్తున్న వ్యవహార తీరులు!! స్వేచ్ఛాజీవనమని సంబరపడుతున్నాం! సరదాగా ఉంటున్నామని సంతోషపడుతున్నాం!! ఆటవికత ఆవరిస్తోందని అరాచకత్వంఅలుముకుంటోందనిఅందుకనేవిలువలతో కూడిన విద్య ,నైతిక విలువలతోజీవనవిదానము ,చిన్న ,పెద్దలపట్లగౌరవమర్యాదలు ,నేర్పండి. మీ పెంపకలోపమేనేడుసమాజంలోజరుగుతున్నవిక్రుతాలు.అవగతంకానిఅయోమయంలో ఉన్నాం!! ఇలాంటి సంఘటనలుపునరావృతం కాకుండా కఠిన చర్యలు లేకపోవడం మూలంగానే మళ్లీ మళ్లీ ఏదో ఒకచోట జరుగుతూనే అని పలువురు నిపుణుల అభిప్రాయం. ఒక సంఘటన జరిగిన వెంటనే స్పందిస్తే ఇలాంటి జరగకుండా అరికట్టవచ్చని కొందరి అభిప్రాయం చెప్పుకుంటున్నారు

**సిద్దిపేట జిల్లా బ్యూరో చీఫ్**
**దేవులపల్లి ఎల్లయ్య**



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్ పాల్ దంపతులు..

నిజామాబాద్ మే27:( విజన్ ఆంధ్ర ) కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దంపతులు బుధవారం పెళ్లిరోజును పురస్కరించుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందూరు వాసులు సుఖ శాంతులతో .. ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే రైతుల కష్టాలు దూరం చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత**

గద్వాల మే27(విజన్ ఆంధ్ర) : 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల దరఖాస్తు సమర్పించుటకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు వారి అర్హతను బట్టి పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్ , రెన్యువల్ విద్యార్థిని, విద్యార్థులు తమ వివరాలను ష్ట్రిజూ;//ఖఖఖ.వజూఖుంం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్ , ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల వివరాలను డిజిటల్ కీ ద్వారా నమోదు చేయించి, దరఖాస్తు ఫారాలను జిల్లా షెడ్యూల్డ్ కులముల కార్యాలయమునకు పంపవలసిందిగా ఆమె ప్రకటన ద్వారా తెలియజేశారు.?

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్



జిల్లా ప్రతినిధి మే 27 : సిద్దిపేట జిల్లాలోని నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు ఐకెపి సెంటర్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దైన సంఘటన. అందరికీ తెలిసిందే. కానీ రైతులు ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని మీరు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆమె అన్నారు. జిల్లాలోని అన్ని వరిధాన్యం ఐకెపి సెంట్రల్ నుండి కొనుగోలు చేస్తుందని . వరిధాన్యం కొనుగోలు విషయంలో అందరూ రైతులు ధైర్యంగా ఉండాలి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దుఅనిఆమె అన్నారు

## పాఠశాల విద్యను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం - ఎబివిపి

**- ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ప్రేక్షక పాత్ర.**
**- ప్రభుత్వ బడులు నరక కూపాల్లా ఉన్నాయి**
**- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సూర్య**



ఉమ్మడి నలగొండ జిల్లా బ్యూరో, మే 27,(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను పూర్తిగా గాలికి వదిలేసిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) నల్గొండ జిల్లా కన్వీనర్ కొంపల్లి సూర్య ఆరోపించారు.ఎబివిపి నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ప్రైవేట్ పాఠశాలలు..**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు బ్రాండ్ల పేరిట ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ నర్సరీ విద్యార్థులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు.పుస్తకాలు, యూనిఫాంల పేరిట,బస్సు సౌకర్యం పేరిట అడ్డదారిన వేల రూపాయలు వసూలు చేస్తున్నారని,ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.

**ప్రభుత్వ పాఠశాలలు..**

మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు,వసతి గృహాలు అరకొర వసతులు,సౌకర్యాలతో నరక కూపాల్లా ఉన్నాయని విమర్శించారు.మరో రెండు వారాల్లో పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నా ఇంకా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాల ఊసే లేదని తెలిపారు.

**ప్రమాణాల పతనం...**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతూ రోజురోజుకూ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే,మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా విస్తరించి విద్యను వ్యాపారం చేస్తున్నాయని అన్నారు.ఈ విషయంలో పట్టించుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తోందని మండిపడ్డారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాలు,వసతి గృహాల వసతులను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు.పాఠశాల విద్యలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి భారీ విద్యార్థి ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్, జయేందర్,లక్ష్మి నివాస్,సిద్దు, హరిచరణ్,మల్లికార్జున్,తనీష్, బద్రీనాథ్,విష్ణు,నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అకల వర్షం తో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మే 27 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం కిందికి నీరు వచ్చింది. బుధవారం ఉదయం కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి ధాన్యాన్ని పరిశీలించారు.కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం ఉగ్రవాయి గురు రాఘవేంద్ర రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పలు సూచనలు చేశారు శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రం ను సందర్శించారు.అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను సదా శివ నగర్ శ్రీ మన్నారాయణ రైస్ మిల్ ను పరిశీలించారు.

# రైతులు ఎవరు అధైర్య పడొద్దు

**- వర్షాలతో ధాన్యం తడిచిన కొనుగోలు చేస్తాము**
**- సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 27: సిద్దిపేట జిల్లాలో అకాల వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ గారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు.. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందకుండా తమ ధాన్యాన్ని సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రైతు కష్టం వృథా కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉంది. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ డి సి సి అధ్యక్షులు ముద్దం లక్ష్మి. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కలిమోద్దీన్. కొత్త మహిపల్ రెడ్డి. వైస్ చైర్మన్ వంశీ. ఇన్నన్నపల్లి ఉపసర్పంచ్ సంతోష్. ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మి నారాయణ్. అంబటి మహేష్. రాజేష్ కన్నా. మనోహరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హిస్పిటల్లో వాల్వ్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స విజయవంతం



హైదరాబాద్, మే 27 (విజన్ ఆంధ్ర) : కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీలో 84 ఏళ్ల అనంతపూర్‌కు చెందిన సుబ్బరత్నమ్మకు విజయవంతంగా మినిమల్లీ ఇన్వేసివ్ మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. తీవ్రమైన గుండె సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆమెకు ఇతర ఆసుపత్రులు ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పగా, కేర్ వైద్యులు చికిత్స చేసి కొద్ది రోజుల్లోనే నడిచే స్థితికి తీసుకు వచ్చారు. శస్త్ర చికిత్సను సీనియర్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రవిరాజు చికుల్లపల్లి నేతృత్వంలో నిర్వహించగా, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆధునిక మినిమల్లీ ఇన్వేసివ్ గుండె చికిత్సలు వృద్ధులకు కొత్త ఆశగా మారుతున్నాయని తెలిపారు.

## గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానించిన మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్



కామారెడ్డి బ్యూరో మే 27 (విజన్ఆంధ్ర) : గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ ను టిపిసిసి కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీ గల తిరుమల్ గౌడ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ సన్మానించారు. చంద్రశేఖర్ గౌడ్ కు గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనకు ఎస్సీ స్టడీ సర్కిల్ బలమైన వేదిక కావాలి

**- ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి**
**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
**- వడ్డేపల్లి లోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ) : నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక బలమైన వేదికగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం వడ్డేపల్లి సమీపంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. స్టడీ సర్కిల్‌లో అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, గతంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తూ విజయాన్ని సాధించాలని సూచించారు. పేద నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత శిక్షణ అందించి పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దడమే ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిళ్లు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదిగే అవకాశాన్ని వదులుకోకుండా క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణా అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్మోహన్, వార్డెన్ కృష్ణ, కనకరాజు, బి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగకు ముమ్మర ఏర్పాట్లు.. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి



కామారెడ్డి బ్యూరో మే 27 (విజన్ఆంధ్ర) : బక్రీద్ సందర్భంగా మైనారిటీలకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేస్తామని కామారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని ప్రధాన ఈద్గాల వద్ద జరుగుతున్న పనులను కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు.ముస్లింలకు ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈద్గా పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, పండుగ రోజంతా శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈద్గాలకు వెళ్లే దారుల్లోని గుంతలు పూడ్చాలని, వీధి దీపాలను పునరుద్ధరించి వెలుతురు సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రార్థనలకు వచ్చే భక్తుల కోసం తగిన తాగునీటి వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ.. పండుగ రోజు భక్తులకు అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ హన్మంత్ రావు, కౌన్సిలర్లు గ్యార అఖిల, వాజీద్, అంజాద్, జావీద్, అన్వర్, లడ్డు, నిట్టు గంగాధర్, కో-ఆప్షన్ మెంబర్ అలీబిన్ అబ్దుల్లా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్యార సాయిలు, అమీర్, మున్సిపల్ అధికారులు, అమీర్, హైమద్ పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**- డీసీసీ అధ్యక్షులు**
**ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 ( విజన్ ఆంధ్ర ): భారతదేశ తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి కార్యక్రమం ఈరోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, గ్రంధాలయ చైర్మన్ , సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూలి.. బ్రిటీష్ పాలనలో సర్వస్వం కోల్పోయిన భారతదేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత నెహ్రూ దే నని కొనియాడారు.. సున్నా నుండి మొదలైన మన దేశ ప్రస్థానాన్ని, ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఆధునిక భారత శిల్పి, నాగార్జున సాగర్ భారీ ప్రాజెక్టులు, బీహెచ్ఈఎల్, హెచ్ ఏ ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ఉక్కు కర్మాగారాలను స్థాపించింది నెహ్రూ నని గుర్తు చేశారు. నేడు భారతదేశం ఐటీ, స్పేస్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి పునాది నెహ్రూ నని, దేశంలో ఐఐటీ లు, ఐఐఎమ్లు , ఐయిమ్స్ , ఇస్రో (అప్పటి ఇన్కస్పర్ ) వంటి అత్యున్నత సంస్థలను స్థాపించి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా అని ప్రపంచ దేశాలు హేళన చేశారు. కానీ నెహ్రూ బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలకు, పార్లమెంటరీ విధానానికి పునాది వేసి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపారని, ప్రపంచ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు, ఏ అగ్రరాజ్యాల వైపు వెళ్లకుండా "అలీన విధానాన్ని" తీసుకొచ్చి, ప్రపంచ శాంతి కోసం 'పంచశీల' సూత్రాలను ప్రతిపాదించారని, భావి భారత పౌరులైన పిల్లల కోసమే ఆయన జీవితాన్ని అంకితం చేశారు. అందుకే పిల్లలంతా ఆయన్ను ప్రేమగా "చాచా నెహ్రూ" అని పిలుచుకున్నారని కొనియాడారు. నెహ్రూ గారు కేవలం కాంగ్రెస్ నాయకుడు మాత్రమే కాదు, ఈ దేశ ప్రతిష్ఠను హిమాలయాలంత ఎత్తుకు తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి. ఆయన వేసిన పునాదుల పైనే నేడు భారతదేశం నిలబడిందని. నేడు కొందరు చరిత్రను విస్మరించి నెహ్రూ పై బురదజల్లాలని చూస్తున్నారు. కానీ ఈ దేశ చరిత్రలో నుండి, ప్రజల గుండెల్లో నుండి నెహ్రూ గారి పేరును ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.



## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

నిజామాబాద్, మే 27 :(విజన్ ఆంధ్ర )బక్రీద్ వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు గురువారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశ

**- న్యాక్ ద్వారా శిక్షణ ఉపాధి కల్పన కార్యక్రమం**

**- సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్, మే 27 :( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరపున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ సందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లచే సమర్ధవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు. పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలి

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి**

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



ములుగు మే 27 విజన్ ఆంధ్ర ప్రతినిధి : బుధవారం: ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, తేమ శాతం నమోదు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వ విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో తగిన టార్పాలిన్లు, కవర్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

**- రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- పాఠశాలలు, వసతి గృహాల పరిసరాలలో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు**

**- మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స.**

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు.**



ములుగు మే 27; విజన్ ఆంధ్ర ప్రతినిధి : బుధవారం: జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి నార్కోటిక్ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, క్రయవిక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత ప్రాంతాలు, దుకాణాలు, గోదాములు, రహదారుల వద్ద పోలీసు జాగిలాలతో నిరంతరం తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ప్రజలు డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇన్ఫర్మేషన్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కనీసం రెండు సార్లు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల వివరాలతో కూడిన పూర్తి బ్లైండ్ స్పాట్స్ వివరాలు సిద్ధం చేసి ఆయా ప్రాంతాలు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలకు పంపించాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు భద్రతా కంబాలు ఏర్పాటు చేయడం, ద్వారా రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా బ్లింకర్, వార్నింగ్ లైట్లు అమర్చడం, వాహనదారులను అప్రమత్తం చేసేలా హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ స్థాయి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**- పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి**

**- పదోన్నతి పొందిన అధికారులకు అభినందనలు తెలిపిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో : ఉద్యోగంలో హోదా పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు. మెదక్ జిల్లా పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి పొందిన కృష్ణ, కృష్ణయ్య అనే ఇద్దరు అధికారులు మంగళవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఎస్పీ వారి చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా

**- బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




ములుగు మే 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ప్రతి వివాహానికి ముందు వయస్సు నిర్ధారణ తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. చదువు, ఆరోగ్యం, స్వేచ్ఛను కాపాడాలంటే బాల్య వివాహాలకు పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో "బాల్య వివాహం బతుకు ఆగం" నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు విద్య, ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలకు సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లకు ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యా యులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అంతకుముందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం2006పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే ఎవరికి ఎలాంటి శిక్షలు ఉంటాయో, బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు.

# 31 న ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు పాల్గొనాలి

***తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమస్యలపై ఈనెల 31 ఆదివారం రోజున హైదరాబాదులో విస్తృత సమావేశం. రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి.***



భూపాలపల్లి జిల్లా 27 మే (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ.: – కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలో ఒకటైన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము మరియు ఇల్లు నిర్మించుకునే టందుకు ఆర్థిక సహాయం, 25 వేల పెన్షన్ హెల్త్ కార్డు బస్సు ట్రైన్ లో ప్రయాణించుట ఉచిత బస్సు పాసు వంటి సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇవి అమలు కోసం ఐదుగురు సభ్యులతో కూడిన కె. కె కమిటీని కూడా ఏర్పాటు చేశారు కమిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్, శోభా రెడ్డి వీరితో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇంత మటుకు ఎలాంటి ముందడుగు పడలేదు కావున ఈనెల 31వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో బషీర్బాగు లోని ప్రెస్ క్లబ్లో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ సమావేశానికి డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి జిల్లా ల వారిగా, మండలాల వారిగా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భారతక్క, జిల్లా అధ్యక్షులు సాంబలక్ష్మి, కార్యదర్శి బొమ్మ రాజేశ్వరి, సునీత రెడ్డి, బందెల ప్రసూన, రాతిపల్లి శారద, పోసిని రాజేశ్వరి, ఓరుగంటి లక్ష్మి, చింతల లత, చిట్టి పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వ్యవసాయ పనులు చేసుకోకుండా బిచ్చగాళ్ళ లాగా చూస్తున్నారు

**ఎండాకాలంలో ఎంతమంది రైతుల ప్రాణాలు తీస్తారు!**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కంకణాలమల్లేశం**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 27: రాష్ట్రంలో రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అని చెప్పుకునే రెండు రాజకీయ పార్టీలు అందుకు భిన్నంగా వీళ్ల మాట్లాడుకునే చీకటి ఒప్పందంలో భాగంగా రాజకీయం చేస్తున్నారు ఈరోజు రైతు పండించిన పంటను సకాలంలో మిల్లులకు తరలించే సమయంలో లారీలు లేక రైతులు పడుతున్న కష్టానికి చేదోడుగా వాదోడుగా నీళ్ల బడవలసిన సమయములో రైతులను పని చేసుకోకుండా పెద్ద బిచ్చగాళ్ళు తిరిగినట్టుగా ఐకెపి సెంటర్ల పొంట తిరుగుతూ రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలని ఇది కుట్రలో ఒక భాగం రైతు ఆగమైతుంటే మీకు చేతనైతే రైతులను చైతన్యం చేస్తూ రైతులను ఆదుకోవాలని తప్ప రాజకీయంచేయాలను కోవడం రైతును మోసం చేయడమే రాస్తారోకోలు కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తే ఐకెపి సెంటర్ల నుండి వడ్లు మిల్లర్లు కొంటారా? మీరే ఆలోచన చెయ్యాలి రైతులు పొద్దున లేస్తే కులం పేరుతో మతం పేరుతో బిజెపి తిరుగుతున్నారు ఇప్పటికైనా బిజెపి వాళ్లు బిఆర్ఎస్ వాళ్లు మానవ దృక్పథంతో ఆలోచించి రైతు కండ్లల్లో నీరు తోడువడానికి విపక్షానికి సహకరించి కలెక్టరేట్లు ముట్టడియ్యకుండా రాజీవ్ రహదారులు దిగ్బంధన్ చేయకుండా మీరు కల్లాల పొంట వేల మంది కార్యకర్తలు వేసుకొని తిరుగుతున్నారు మనిషికో చేయి వేసి గోనె సంచులు లేకున్నా లారీలు అందుబాటులో లేకున్నా వాటినిఎలాసమకూర్చాలని ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలి తప్ప పొద్దున లేస్తే వడ్లు కొంట లేరు గవర్నమెంట్ విఫలమైంది మొత్తుకోవడం తప్ప మీరు చేసే ఏమీ లేదు బిఆర్ఎస్ గవర్నమెంట్ లో వడ్లు పండిస్తే రైతు దండగ అన్న మీ గవర్నమెంట్ లో ఈరోజు రైతు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే కొంటలేరు అని చెప్పి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు ఇప్పటికైనా రైతు కష్టాల్లో ఉన్నాడు పార్టీలకు అతీతంగా రైతును ఏ విధంగా ఆదుకొని ఐకెపి సెంటర్ల నుండి వడ్లను తరలించే విధంగా బిజెపి గానీ బిఆర్ఎస్ గాని ఆలోచన చేయాలి తప్ప రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో మళ్లీ మిమ్మలను ప్రజలు నమ్మరు రైతుల నుండి ప్రభుత్వం వడ్లను కొనడం లేదంట లేదు సకాలంలో రైతుల నుండి వడ్లను మిల్లర్లకు పంపించడంలో సకాలంలో లారీలు అందడం లేదు అందువల్లనే ఐకెపి సెంటర్లలో కొనుగోలు లేటు అవుతుంది తప్ప ప్రభుత్వం ఎక్కడా రైతుల నుండి వడ్లను కొనుగోలు చేయమని ఎక్కడ చెప్పలేదు ఈ సంగతి ప్రతిపక్షాలు గమనించాలి ప్రతిరోజు జిల్లా కలెక్టర్ గాని కిందిస్థాయి అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రతిరోజు రైతుల గురించి ఆలోచించుతుంది తప్ప రైతు కన్నీళ్లు తుడవడానికి తప్ప రైతు కన్నీళ్లు పెట్టడానికి ప్రభుత్వం ఎప్పుడు సహకరించదు ప్రతిపక్షాలు ఎంతసేపు రాజకీయ దురుద్దేశం తప్ప రైతులకు రాష్ట్ర ప్రజలకు మేలు చేద్దామని ఆలోచన లేకుండా ఐకెపి సెంటర్ల నుండి వడ్లను తరలిస్తలేదు ప్రభుత్వమని చెప్పి బిజెపి వారు రైతు గోస యాత్ర అని రాష్ట్రంలో పర్యటిస్తున్నారు మీ పర్యటనలో రైతులకు ఆవగింజంత మేలన్న జరుగుతున్నదా బిజెపి పార్టీ ఈ రాష్ట్రంలో మతం పేరుతో కులం పేరుతో రాష్ట్ర రాజకీయాల్లో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రంలో ఒకే డిఎన్ఏ కలయిక రెండు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయి మీరు ఎన్ని కుళ్ళి కుతంత్రాలు చేసిన ఈ ప్రభుత్వం లో దేశానికి వెన్నుముకైనా రైతుకు మేలు చేస్తుంది తప్ప కష్ట పెట్టదు బిఆర్ఎస్ పార్టీ రైతుల కోసం ముసలి కన్నీరు కారుస్తున్నది బిజెపి బిఆర్ఎస్ గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తాన్ చేస్తున్నాయి రైతులకు గోనే సంచులు దొరకక ఎఫ్సీఐ ద్వారా వడ్లు కొనుగోలు చేయక బిజెపి మొండి వైఖరిని బిఆర్ఎస్ పార్టీ ఎక్కడైనా నిలదీసిందా దీని ద్వారా ప్రజలకు రైతులకు అర్థమైంది ఏమిటంటే ఈ రెండు పార్టీలు గల్లీలో కుస్తీ పట్టుకుంటాయి ఢిల్లీలో దోస్తాన్ చేస్తాయి ఎన్ని రోజులైనా బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే ముఖ్యమంత్రి ఈ రాష్ట్రములో విఫలమయ్యాడు అని రెండు పార్టీలు అంటున్నాయి రాజీనామా చేయాలి అంటున్నారు లిక్కర్ స్కామ్ లో కవిత జైలుకు వెళితే కేసీఆర్ రాజీనామా చేశాడా బండి సంజయ్ కొడుకు తప్పు చేస్తే బండి సంజయ్ రాజీనామా చేశాడా ఈ రెండు పార్టీల కలయిక ఒక్కటే ఈ రెండు పార్టీలు కలిసి పని చేస్తాయి భవిష్యత్తులో ఈ రెండు పార్టీలను ఈ రాష్ట్రంలో భవిష్యత్తులో ఈ పార్టీలకు భవిష్యత్తు ఉండదు.

# బక్రీద్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఈద్గాను సందర్శించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్.**

**- ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా ప్రత్యేక బందోబస్తు.**

**- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వద్దు:ఎస్పీ**



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,మే 27,(విజన్ ఆంధ్ర) : బక్రీద్ పండుగ సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సౌకర్యాలు,తాగునీరు,పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని,యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బీ సీఐ ఆది రెడ్డి,1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమేర్, కార్పొరేటర్లు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు చూస్తే కేటీఆర్‌కు ఎందుకింత కడుపుమంట..?

- పేదల ఇళ్లపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- కేటీఆర్‌పై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఫైర్
- బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించిన మాజీ మేయర్,మాజీ కార్పొరేటర్లు...





బోడుప్పల్,మే 27(విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి కేటీఆర్ ఇందిరమ్మ ఇండ్లపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మండిపడ్డారు. మంగళవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మేడ్చల్ జిల్లా బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ గారు మాట్లాడుతూడ పేదలకు ఇళ్లు ఇస్తుంటే కేటీఆర్‌కు ఎందుకు ఇంత కడుపుమంటో ప్రజలకు అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేరుతో మోసం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంటే వాటిపై విమర్శలు చేయడం దౌర్భాగ్యం. ప్రజల సమస్యలు చూడకుండా రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేయడం కేటీఆర్‌కు అలవాటైపోయింది" అని ఘాటుగా విమర్శించారు. "బీఆర్ఎస్ హయాంలో వేలాది మంది పేదలు ఇళ్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఇండ్ల కేటాయింపులు చేస్తోంది. పేదల ఆనందాన్ని కూడా జీర్ణించుకోలేక కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు మరాటి మల్లేష్,దయ్యాల అలివేలు,రాహూల్,యువజన నాయకులు అసర్ల బీరప్ప,జన్నె రాజు, అంబాల అరవింద్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో వేగం పెంచాలి


- కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, మిల్లులు మరియు గోదాంలకు తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో పాటు పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి, మెప్మా, రవాణా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, మిల్లుల్లో అన్‌లోడింగ్, గోదాంలలో నిల్వ, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా కొనుగోళ్లు పూర్తి చేయడంతో పాటు మిల్లుల వారీగా ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాంలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్‌కు తరలించి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇతర కేంద్రాలకు కూడా వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో కొనుగోళ్లు ఎటువంటి అంతరాయం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# అన్నారంలో అక్రమ మట్టి దందా...

- అనుమతులు బంధువులు, స్నేహితుల పేర్ల మీద
- మట్టి అమ్మకాలు వేరే రైతులకు పర్మీషన్ కొంతమేరకు...
- తవ్వకాలు ఇష్టానుసారం ఆఫీసర్ల పర్యవేక్షణ కరువు
- అక్రమార్కునికి సహకరిస్తున్న వివిధ శాఖల అధికార యంత్రాంగం






వరంగల్ జిల్లా ప్రతినిధి మే27(విజన్ ఆంధ్ర) ; వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో అక్రమ మట్టి దందా రోజురోజుకు మూడు పువ్వులు..ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. దర్గా చెరువులో నల్ల రేగడి మట్టిని స్థానిక వార్డు మెంబర్ తన బంధువులు, స్నేహితుల పేర్ల మీద సంబంధిత ఆఫీసర్లతో పర్మీషన్ తీసుకుని వేరే రైతులకు రేగడిమట్టి కాకుండా మొరాన్ని తీస్తూ అక్రమంగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి జిల్లా ఆఫీసర్లతో సహా స్థానిక ఆఫీసర్ల అండదండలు ఉండడంతో అక్రమార్కుడు రెచ్చిపోతున్నాడు. సంబంధిత ఐబీ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయక పోవడంతో నల్లరేగడి మట్టి పర్మీషన్లు మొరం దందాకు తెరలేపుతున్నాయి. లొకేషన్ లో ఏ ఒక్క ఆఫీసరు ఉండక పోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్మీషన్ ప్రకారం...110 సర్వే నెంబర్ దర్గా శిఖం భూమిలో మాత్రమే మట్టిని చెరువుకట్టకు దూరంగా తీయాలి......ఇందులో నల్లరేగడి మట్టిని అనమతులు పొందిన రైతుల పొలాల్లో పోయాల్సి ఉంది. కాని ఇక్కడ ప్రైవేటు అవసరాలు, ఖాళీ ప్లాట్లలో, ఎఫ్ టీఎల్ భూములలో , చుట్టుపక్కల గ్రామాల ఇటుక బట్టీలకు సైతం మట్టిని అక్రమార్కులు అమ్ముకుంటున్నారు. ఉదయం 6నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే తరలించాల్సి ఉండగా అర్ధరాత్రి వరకు మట్టిని తరలిస్తున్నే ఉన్నారు. మట్టి తోలే క్రమంలో స్థానిక రెవెన్యూ, పోలీస్ వారికి సమాచారం ఇచ్చి నిర్వహించుకోవాలి. అనుమతులు ఇచ్చిన 1000 క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువ తీసుకోకుండా ...ఏ ఏ రోజు ఎంత పరిమాణం లో తీశారో ఇరిగేషన్ డిఈఈ నిర్ధారించాల్సి ఉంది. అనుమతులు ఇచ్చిన రోజులలో 1000క్యూబిక్ మీటర్లు ముందుగానే పూర్తి చేస్తే మట్టి తరలింపును ఆఫీసర్లు ఆపివేయాల్సి ఉంటుంది. అంతేకాక పర్మిషన్లు ఉన్న ట్రాక్టర్లే కాకుండా... ఎక్కువ ట్రాక్టర్లను పెట్టి మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మట్టి దందా పై పిర్యాదు చేసిన వారి వివరాలు ఆఫీసర్లు వెంటనే అక్రమార్కులకు చేరవేయడంతో వారిని సైతం బెదిరింపులకు గురిచేస్తూ...మేము ఆఫీసర్లకు...విలేకరులకు..మాముల్లు ఇస్తున్నామని మమ్మల్ని ఎవరూ ఏమి చేయరని బాహటంగానే వారితో వాగ్వాదానికి దిగుతున్నరాని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఐబి ఆఫీసర్లు ఈనెల 26 నుంచి మట్టి తవ్వకాలకు పర్మిషన్ ఇస్తే ఈ అక్రమార్కులు ఈనెల 21 నుంచే ఇప్పటికీ వేల ట్రిప్పుల మట్టిని తరలించి అమ్ముకున్నారు. ఇప్పటికైనా మట్టి దందాను ఆపి అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతన్న కన్నీటి గాధ..!!

- అన్నం పెట్టే రైతుకే ఆర్తనాదాల కాలం
- అకాల వర్షం.. అగ్నికీలలు ఒకవైపు.. తూకం తిప్పలు మరోవైపు..
- రైతుకు ఎడతెరిపిలేని కష్టాల వరుస
- రోజుల తరబడి కేంద్రాల వద్దే నిల్వలో ధాన్యం
- ప్రకృతి దెబ్బకు తోడు వ్యవస్థ నిర్లక్ష్యం అంటూ విమర్శలు
- రైతన్న కష్టాలపై విజన్ ఆంధ్ర స్పెషల్ ఫోకస్




*జిల్లాల్లో రైతన్నకు ఈ సీజన్ నిజంగానే అగ్నిపరీక్షగా మారింది. ఒకవైపు అకాల వర్షాలు పంటను తడిపి ఆశలను ముంచేస్తుంటే.. మరోవైపు కొనుగోలు కేంద్రాల వద్ద భగ్గుమంటున్న మంటలు రైతు కష్టాన్ని బూడిద చేస్తున్నాయి. ఎండలో చెమటోడ్చి పండించిన వడ్లు కళ్లముందే కాలిపోతుండటంతో రైతన్న గుండెల్లో మంటలు చెలరేగుతున్నాయి. "పంట పండిస్తే గిట్టుబాటు లేదు.. కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్తే తిప్పలే తిప్పలు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.*




**పెద్దపల్లి బ్యూరో చీఫ్, మే 27 ( విజన్ ఆంధ్ర ) :** జిల్లాల్లోని పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తేమ శాతం పేరుతో కోతలు, తూకంలో తేడాలు, రోజుల తరబడి ధాన్యం నిల్వలుఉడ ఇలా రైతు సమస్యలకు అంతే లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చాలా చోట్ల ధాన్యం తడిసి నాణ్యత కోల్పోయింది. ఒకటి రెండు చోట్ల అగ్నికీలలు ఎగిరి పడి వచ్చి, నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద మంటలు చెలరేగి వడ్లు కాలిపోవడం రైతులను తీవ్రంగా కలచివేసింది. "ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద అయితే రైతు గుండె ఎలా తట్టుకుంటుంది?" అని పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేకపోవడం, టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోవడం, తూకం యంత్రాలపై అనుమానాలు వ్యక్తమవడం పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయి. "రైతుకు కనీస గౌరవం కూడా దక్కడం లేదు" అంటూ రైతు సంఘాలు మండిపడుతున్నాయి. ఇక ఈ పరిస్థితులపై ప్రతిపక్ష పార్టీలు ప్రజా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. రైతు సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తమదైన శైలిలో నిరసన గళం వినిపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారు. "రైతన్నను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది?", "కాలిపోయిన వడ్లకు పరిహారం ఎప్పుడు?", "తూకం మోసాలకు చెక్ ఎప్పుడు?" అంటూ ప్రతిపక్ష నేతలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలని, కాలిపోయిన ధాన్యానికి పూర్తి నష్టపరిహారం అందించాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శక తూకం వ్యవస్థ ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. జిల్లాల్లో ప్రకృతి, వ్యవస్థ రెండూ రైతన్నను పరీక్షిస్తున్న ఈ విచిత్ర కాలంలో అన్నం పెట్టే రైతు కళ్లలో కన్నీరు ఆగేదెప్పుడు? రైతు గుండెలో మంట చల్లారేదెప్పుడు? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రతి గ్రామంలో వినిపిస్తున్నాయి.

# డిసిసి చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన మొదటిరోజు మహానాడు విజయవంతం

- పండుగను తలపించిన మహానాడు





బద్వేలు, మే 27: (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా నేడు తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉమ్మడి కడప జిల్లాల డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మొదటిరోజు వర్చువల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ వ్యవహరించారు.ఈ మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహానాడు పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం బద్వేల్ నియోజకవర్గంలో మహానాడు వర్చువల్ కార్యక్రమాన్ని పన్నెండు కస్టర్ల లలో కార్యక్రమ బాధ్యతలు అప్పచెప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, మంత్రి నారా లోకేష్ కు, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులకు, బద్వేల్ మహానాడు పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో నియోజకవర్గంలో పార్టీ బలుపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోనీ బద్వేల్ లోని రాఘవేంద్ర గ్రాండ్ 1, చెన్నంపల్లి మెయిన్ రోడ్డు, అట్లూరు క్రాస్ రోడ్డు, రాఘవేంద్ర గ్రాండ్ 2, విద్యానగర్, చింతలచెరువు రామాలయం దగ్గర, బి కోడూరు, సావిశెట్టి పల్లె, నరసాపురం, పోరుమామిళ్ల, టేకూరుపేట, కలసపాడుల లోని పన్నెండు కస్టర్లలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు.ప్రజలు ఆయా ప్రాంతాల్లో వీక్షించే విధంగా భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. 12 కస్టర్లలో మహానాడు ఏర్పాట్లను పరిశీలకులు నాగేంద్ర, మంచురి, డాక్టర్ రాజశేఖర్ పరిశీలించారు. ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని పాల్గొన్న ప్రజలకు శీతల పానీయాలు, మంచినీరు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. మహానాడు కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు, పార్థసారథి,లాయర్ ప్రసాద్, ఆదిలక్ష్మి, అరవ శ్రీనివాసులు రెడ్డి జహంగీర్ భాష, మాసుపల్లి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న ముప్పు

- గోదావరి వరదలను ముందే పసిగట్టాలి!
- చర్ల మండలంలో అసంపూర్తి కరకట్ట పనులు
- రాబోయే విపత్తుపై సర్వత్రా ఆందోళన



రాళ్ల గూడెం ప్రధాన రహదారి మొత్తం వరద (ఫైల్ ఫోటో)

చర్ల, మే 27 (విజన్ ఆంధ్ర): రానున్న కాలంలో సంభవించే ప్రకృతి విపత్తులను ముందే పసిగట్టి, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన కదలాల్సిన సమయం ఆసన్నమైంది, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సరిహద్దు మండలమైన చర్ల గోదావరి ఉధృతికి ప్రతిఏటా తీవ్రంగా ప్రభావితమవుతోంది, రాబోయే కాలంలో గోదావరి వరదల తీవ్రతను శాస్త్రీయంగా అంచనా వేసి, ముందస్తు రక్షణ చర్యలు తీసుకోకపోతే చర్ల మండలానికి భారీ ముప్పు తప్పదని నిపుణులు మరియు స్థానికులు హెచ్చరిస్తున్నారు,

**వణికించిన వరద తీవ్రత**

గోదావరి నది గతంలో సృష్టించిన బీభత్సాన్ని పరిశీలిస్తే ముందస్తు ప్రణాళికలు ఎంత అవసరమో అర్థమవుతుంది, చర్ల మండల పరిధిలో గతంలో నమోదైన ప్రధాన వరద తీవ్రత 1986 ఆగస్టు లో గోదావరి చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమైన వరద వచ్చింది ,భద్రాచలం వద్ద ఏకంగా 75.6 అడుగుల రికార్డు స్థాయి నీటిమట్టం నమోదైంది, చర్ల మండలంలోని పదుల సంఖ్యలో గ్రామాలు పూర్తిగా జలమయం అయ్యాయి,2006 ఆగస్టు లో మరోసారి గోదావరి ఉగ్రరూపం దాల్చి 66.9 అడుగులకు చేరింది, చర్ల మండలం వారాల పాటు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయింది.2022 జూలై ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ 71.3 అడుగుల భారీ వరద వచ్చింది, చర్ల మండలంలోని లంక గ్రామాలు, గిరిజన పల్లెలు నీట మునిగాయి. పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. పెండింగ్‌లో కరకట్ట పనులు, గోదావరి వరద లూప్‌ల వల్ల చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు, కుదునూరు, సుబ్బంపేట, తేగడ వంటి పలు గ్రామాలు ప్రతిఏటా ముంపునకు గురవుతున్నాయి, ఈ ప్రాంతాలను రక్షించేందుకు ప్రతిపాదించిన కరకట్ట (ఫ్లడ్ బండ్) నిర్మాణాలు, సవరణ పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉండటం గమనార్హం,

**పెండింగ్ పనులు – తక్షణ అవసరం**

"వరదలు వచ్చేలోపే పెండింగ్‌లో ఉన్న కరకట్ట పనులను, బలహీనంగా ఉన్న గట్లను త్వరగా ముగించాలి, నిధుల కొరత సాకుతో పనులను వాయిదా వేస్తే, రానున్న కాలంలో జరగబోయే విపత్తుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు వాతావరణ మార్పుల వల్ల రానున్న రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. దీనివల్ల గోదావరి ముందస్తు సూచనలు లేకుండానే ఉప్పొంగే ప్రమాదం ఉంది,ఈ విపత్తును తట్టుకోవడానికి అధికార యంత్రాంగం వరద తీవ్రత ముందస్తు అంచనా వెయ్యాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు ,ఎగువన ఉన్న ప్రాజెక్టుల నుంచి వచ్చే నీటి పరిమాణాన్ని శాస్త్రీయంగా అంచనా వేసే సాంకేతికతను చర్ల మండలంలో అందుబాటులో ఉంచాలి,లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు శాశ్వత పునరావాస కేంద్రాలను, మౌలిక వసతులను ముందే సిద్ధం చేయాలి

**యుద్ధప్రాతిపదికన కరకట్ట పనులు ప్రారంభించాలి**

వర్షాకాలం ప్రారంభం కాకముందే పెండింగ్ కరకట్ట పనులను పూర్తి చేసి రక్షణ గోడలను బలోపేతం చేయాలి, కాలం మించిపోకముందే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్ల మండలాన్ని గోదావరి వరద విపత్తు నుండి కాపాడాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.



చర్ల మండలంలోని గుంపెనగూడెం ప్రధాన రహదారిపై వరద (ఫైల్ ఫోటో)

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.